

రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 31

సహర్
ఉ॥ 05 : 09

## జగన్మోహిని అలంకారంలో దర్శనమిచ్చిన యాదగిరీశుడు

- ఆకట్టుకున్న అశ్వవాహన సేవ, ఎదుర్కోలు ఉత్సవం
- నేడు శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి కళ్యాణా మహోత్సవం

9వ పేజీలో...




నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 18, మార్చి 2024 16 పేజీలు



- కొనసాగుతున్న వలసలు
- రెండు లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ
- ఎన్నికల షెడ్యూల్ విడుదలతో ప్రచారానికి సిద్ధం అవుతున్న రాజకీయ పక్షాలు

# అభ్యర్థుల ప్రకటనలో వెనకబడిన బీఆర్ఎస్





ప్రభాతవార్త, సూర్యాపేట :: లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికల ప్రచారాలకు సమాయత్తం అవుతున్నాయి. ముందుగా అనుకున్నట్లుగానే మార్చి రెండవ వారంలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల అమలు శరవేగంగా చేపట్టింది. షెడ్యూల్ ప్రకటనలో అభివృద్ధి పనులకు ఫుల్‌స్టాప్ పెట్టి ఇక ఎన్నికలపై దృష్టి సారించనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అభ్యర్థుల ప్రకటనలో బీజేపీ ముందు వరుసలో నిలిచింది. నల్గొండ లోక్‌సభ స్థానం నుంచి సైదిరెడ్డి, భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి బూర నర్సయ్యగౌడ్, బీజేపీ తరుపున పోటీ చేయనున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో బీజేపీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమవుతున్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. వివరాలు 2 పేజీలో...



## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- కోదాడ డివిజన్‌లో 17 పరీక్ష కేంద్రాలు
- విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు
- పరీక్షా కేంద్రంలో సెల్ ఫోన్ నిషిద్ధం

వివరాలు 2 లో..

కోదాడ రూరల్,ప్రభాతవార్త: కోదాడ డివిజన్‌లోని కోదాడ అనంతగిరి చిలుకూరు మునగాల నడిగూడెం మండలాల్లో నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆ మండలాల విద్యాధికారి సలీం షరీఫ్ పేర్కొన్నారు. ఐదు మండలాల్లో 17 సెంటర్‌లలో మొత్తం 3285 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 1715, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 1570 ఉన్నట్లు పేర్కొన్నారు. మండలాల వారీగా కోదాడ మండలంలో 17 ప్రభుత్వ పాఠశాలలు 26 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు.



## బరితెగించిన ఇసుక మాఫియా

- మాఫియా కొంగు కాస్తున్న పోలీస్‌లు
- సెటిల్మెంట్‌లకు కేర్ ఆఫ్ మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్
- మిర్యాలగూడలో మైనింగ్ శాఖ అధికారులు ఉన్నారా..?
- క్రమశిక్షణ శాఖలో కట్టుతప్పినన కాకీలు
- పర్యవేక్షణా గాలికొదిలిన అధికారులు

మిర్యాలగూడ, ప్రభాతవార్త : మిర్యాలగూడ మండలంలో అక్రమ ఇసుక మూడు పూలు.. ఆరు కాయలుగా కొనసాగుతోంది.. రెవెన్యూ, మైనింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ దందాకు పోలీసులే ఎస్కార్టులుగా మారి దందా యధేచ్చగా కొనసాగిస్తున్నారు. 2వ పేజీలో...

## హద్దులు లేని రియల్ ఎస్టేట్ వ్యాపారం

### అడ్డు చెప్పని అధికారులు

మునగాల ప్రభాతవార్త: హద్దులేని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అడ్డు చెప్పని అధికారుల సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే మునగాల మండల కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా సాగుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారానికి చెందిన వ్యక్తులు ఒక్కసారిగా అత్యధిక సొమ్ము గడించవచ్చని ప్లాన్ గీశారు.

వివరాలు 2 లో..



## ఎన్నికల కోడ్ అమలుపై ఫోకస్

ప్రభాతవార్త, సూర్యాపేట : కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో అధికార యంత్రాంగం ఎన్నికల కోడ్ అమలుపై దృష్టి సారించింది. శనివారం సాయంత్రం షెడ్యూల్ ప్రకటించగానే అధికారులు కోడ్ అమలులో భాగంగా చర్యలు చేపట్టారు. ఆదివారం ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీల ఫ్లెక్సీలను తొలగించారు. నాయకుల విగ్రహాలకు ముసుగులు, స్థూపాలకు ముసుగులు వేశారు. గోడలపై రాసిన పార్టీల వివరాలను, ఫోటోలను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు.

- తొలగిస్తున్న పార్టీల ఫ్లెక్సీలు, విగ్రహాలకు ముసుగులు
- ముమ్మరం కానున్న తనిఖీలు
- ఏప్రిల్ 15 వరకు ఓటర్ల నమోదుకు అవకాశం
- ఎన్నికల నిర్వహణలో నిమగ్నమైన అధికార యంత్రాంగం



2లో...

# ఎన్నికల కోడ్ అమలుపై ఫోకస్

మొదటి పేజీ తరువాయి

ఏప్రిల్ 25 నామినేషన్లు దాఖలుకు తుదిగడువు. మే 13న పోలింగ్ జరగనుంది. జూన్ 4న కౌంటింగ్ నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించింది. ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారు. కేంద్రల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈవీఎంలను కూడా స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ఇక తనిఖీలు ముమ్మరం చేయనున్నారు. రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్తే అందుకు సంబంధించిన పత్రాలను చూయించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో సీజ్ చేస్తారు. ఈ మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గాల్లో ఫిబ్రవరి 8 వరకు 18,18,654 మంది ఓటర్లు ఉన్నారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గాల్లో 17,18,954 మంది ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం గడువు పొడిగించడంతో రెండు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఏప్రిల్ 15 వరకు ఓటర్ల నమోదుకు ధరఖాస్తులు చేసుకోవచ్చునని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఓటర్లకు మరొక అవకాశం కల్పించారు. వృద్ధులు ఇంటి నుంచే ఓట్లు వేసే అవకాశం కల్పించారు. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఏప్రిల్ 25 వరకు నామినేషన్లు దాఖలు చేస్తారు. ఏప్రిల్ 29 వరకు నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం కల్పించారు. ఈ క్రమంలో వివిధ పార్టీల నేతలు, లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నారు. అధికార యంత్రాంగం కూడా ఎన్నికల నిర్వహణ పనుల్లో నిమగ్నమయ్యారు. సూర్యాపేట జిల్లాలో 4 నియోజకవర్గాలు, నల్గొండ జిల్లాలో 6 నియోజకవర్గాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2 నియోజకవర్గాల్లో ఎన్నికల కోడ్ అమలుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎవరైన ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేసేందుకు కూడా వెనకాడమని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో రాజకీయ పక్షాల్లో హడావుడి మొదలైంది. అధికార యంత్రాంగం కూడా ఎన్నికల నిర్వహణకై చర్యలు తీసుకుంటున్నారు.

# అభ్యర్థుల ప్రకటనలో వెనకబడిన బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు బ్రేక్ పడింది. ఎన్నికల నిబంధనలను ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకునే విధంగా ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. టీ విజిల్‌యాప్‌లో ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ క్రమంలోనే అధికారులు ఎన్నికల కోడ్ అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు. కాంగ్రెస్ అధిష్టానం మాత్రం ఒక్క నల్గొండ లోక్‌సభ స్థానం నుంచి మాత్రమే ఎంపీ అభ్యర్థిని ప్రకటించిన సంగతి తెలిసిందే. భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. నల్గొండ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కే.రఘువీర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని పార్టీ ఖరారు చేసిన సంగతి తెలిసిందే. భువనగిరి నుంచి కాంగ్రెస్ అధిష్టానం ఆశావాహుల పేర్లను పరిశీలనకు తీసుకుని ఒకటి, రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. బీఆర్ఎస్ మాత్రం రెండు లోక్ సభ స్థానాల్లో అభ్యర్థులను నేటికి ప్రకటించలేదు. అభ్యర్థుల ప్రకటనలో బీఆర్ఎస్ వెనుక పడిందనే ప్రచారం జోరుగా కొనసాగుతుంది. పలువురు అభ్యర్థులను పరిశీలనలోకి తీసుకున్నప్పటికి పోటీ చేసేందుకు ముందుకు రావడం లేదనేది సమాచారం. నల్గొండ ఎంపీ టిక్కెట్ కోసం గుప్తా అమిత్‌రెడ్డి ప్రయత్నించి చివరి దశలో విరమించుకున్నారు. ఆ తరువాత నల్గొండ ఎంపీ స్థానంలో మాజీ ఎమ్మెల్సీ తేర చినపరెడ్డి, రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి పేర్లు తెరపైకి వచ్చాయి. అదేవిధంగా రాంచంద్రనాయక్ పేరు కూడా బీఆర్ఎస్ అధిష్టానం పరిశీలిస్తుంది. తేర చినపరెడ్డి మాత్రం బీజేపీతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన బీజేపీ వైపు మొగ్గు చూపితే రాంచంద్రనాయక్, కృష్ణారెడ్డిలలో ఎవరికో ఒకరికి అధిష్టానం టిక్కెట్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీరిద్దరికి రాజకీయ నేపథ్యం ఉంది. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి కూడా గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఒకటి రెండు రోజుల్లో బీఆర్ఎస్ కూడా రెండు లోక్‌సభ స్థానాల అభ్యర్థులను ప్రకటించేందుకు కసరత్తు చేస్తుంది. హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి బీజేపీలో చేరి నల్గొండ ఎంపీ టిక్కెట్‌ను సాధించారు. తేర చినపరెడ్డి కూడా బీజేపీతో టచ్‌లో ఉన్నట్లు వస్తున్న పుకార్లు ఏ మేరకు నిజం అవుతుందో వేచి చూడాల్సిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్, బీజేపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో వలసలు మరింత ఊపందుకుంటున్నాయి. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి కూడా అక్కడ స్థానంలో ఎంపీగా పోటీ చేసేందుకు అధిష్టానం సూచించినప్పటికి అంతగా ఆసక్తి చూపడం లేదనేది సమాచారం. బీఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు ఆశావాహులు కొంత వెనకడుగు వేస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనలో మరింత జాప్యం జరగనుంది. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో ఇబ్రహీంపట్నం, జనగామ, తుంగతుర్తి (ఎస్సీ), నకిరేకల్ (ఎస్సీ), మునుగోడు, ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలు ఉన్నాయి. నల్గొండ లోక్‌సభ స్థానం పరిధిలో కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, నల్గొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోకవర్గాలు ఉన్నాయి. 12 నియోజకవర్గాలలో 11 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్క సూర్యాపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నారు. అంతేకాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న ఇద్దరు సీనియర్ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు, రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత భుజస్కంధాలపై వేసుకున్నారు. ఇరువురు మంత్రులు లోక్‌సభ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరేందుకు ఎంతో మంది ముందుకు వస్తుండడంతో వారికి చేరుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభ్యర్థులను గెలిపించుకుని పార్టీ అధిష్టానం వద్ద ఇమేజ్‌ను పెంచుకునేందుకు ఇరువురు మంత్రులు కృషి చేస్తున్నారు. భువనగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థినికూడా ఒకటి, రెండు రోజుల్లో పార్టీ అధిష్టానం ప్రకటించనుంది. ముగ్గురు పేర్లను పరిశీలిస్తూ గెలుపు గుర్రానికి టిక్కెట్లు ఇచ్చేందుకు అధిష్టానం యోచిస్తుంది. ఏది ఏమైనప్పటికి లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పొలిటికల్ హీట్ పెరిగింది. ఎన్నికల ప్రచార రంగంలోకి దిగేందుకు రాజకీయ పక్షాలు సమాయత్తం అవుతున్నాయి.

## బరితెగించిన ఇసుక మాఫియా

మొదటి పేజీ తరువాయి



.ట్రాక్టర్ల ద్వారా తరలించే అక్రమార్కులను ఆపి ఒక్కో ట్రాక్టర్‌కు రూ.300 నుండి రూ.500లు నగదు లేదా ఫోన్‌పేలు తీసుకొని దందాకు సహకరిస్తున్న పోలీసుల తీరు విస్మయానికి గురి చేస్తోంది. డివిజన్ పోలీస్ హెడ్‌కార్వర్టర్ అయినప్పటికీ కిందిస్థాయి సిబ్బంది ఇసుక దందాకు సహకరించడం పోలీసుల భరితెగింపుకు నిదర్శనంగా నిలుస్తోంది. వివరాలు పరిశీలిస్తే..ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి లేకుండా పాలేరు, మూసివాగుల నుంచి అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపట్టి మిర్యాలగూడ పట్టణం సహా ఇతర ప్రాంతాలకు కొందరు అధికారి పార్టీ నాయకుల అండదండలతో ఇసుక తరలిస్తున్నారు. ఇసుక అక్రమ తరలింపుదారులకు మిర్యాలగూడ రూరల్ పోలీసులే ఎస్కార్టులుగా మారారా అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ల, తక్కెళ్లపాడ్, కాల్వపల్లి, అలగడప గ్రామాల్లో ఇక్కడ ఇసుక వ్యాపారులు తమకు అనుకూలమైన చోట ఇసుకను డంప్ చేసి రాత్రి 8గంటల నుండి తెల్లవారుజాము వరకు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఒకో ట్రాక్టర్ 4 నుండి 5 ట్రిపుల వరకు భారీస్థాయిలో ఇసుకను రవాణా చేస్తున్నట్లు సమాచారం. అయితే అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన రూరల్ పోలీసులు డ్యూటీ నిమిత్తం ఫీల్డ్‌కు వెళ్లి ఇసుక అక్రమ రవాణాదారుల నుంచి ఒక్కో ట్రాక్టర్‌కు రూ.300 నుంచి 500 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. సామాన్య ఫిర్యాదారుల సమస్యలను గాలికొదిలేస్తున్న రూరల్ పోలీసులు ఇసుక అక్రమ రవాణాపై వచ్చే 100కాల్ డ్యూటికి మాత్రం ఖచ్చితంగా వెళుతూ ఇసుక అక్రమ రవాణదారుల నుంచి మామూళ్లను దండుకున్నారని తెలుస్తోంది. మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్ అవినీతికి కేరాఫ్‌గా మారింది. స్టేషన్‌కు ఎటువంటి పిటిషన్ వచ్చిన ఫిర్యాదారుల నుంచి ఎంతోకొంత లాగకుండా పనిచేసే పరిస్థితి లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చే జీతం తమ అర్థిక అభివృద్ధికి ఖర్చు చేస్తుండగా..ఫిర్యాదుదారుల నుంచి వచ్చే లంచాలను పై ఖర్చులకు వెళ్లదీసుకుంటూ పబ్బం కడుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. అక్రమ ఇసుక, రేషన్, వ్యాపారుల దందాల నేపథ్యంలో ఇటీవల ఇక్కడ పనిచేసిన ఎస్ఐని వీఆర్‌కు అటాచ్ చేసిన విషయం తెలిసిందే. ఇక్కడి పోలీస్‌స్టేషన్‌లో పై అధికారుల పర్యవేక్షణ లోపమా లేక అ వ్యాపారాలను చేసే దళారులతో పై అధికారులు సైతం కుమ్మక్కై క్షేత్రస్థాయి సిబ్బందిని కంట్రోల్ చేయలేకపోయారా అన్న సంగతి పక్కన పెడితే..మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌పై అవినీతి ఆరోపణలు జిల్లా ఎస్‌పి వరకు చేరడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఇసుక, రేషన్ దళారుల ప్రలోభాలకు ఓ మిర్యాలగూడ రూరల్ ఎస్ఐపై బదిలీ వేటు పడగా..సిబ్బందిలో మాత్రం మార్పు రాలేదని సమాచారం. కొంతమంది దళారులు మిర్యాలగూడ పోలీస్‌స్టేషన్‌ను పంచాయతీలను సెటిల్‌మెంట్ అడ్డగా మార్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రూరల్ పోలీసులు తమ విధానాలను మార్చుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజీ తరువాయి

ఇందులో ప్రభుత్వ పాఠశాలల నుండి 656 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి 1442 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. 10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ఏడు ప్రభుత్వ పాఠశాలల నుండి 197 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ప్రైవేట్ పాఠశాలలు లేవవని, మొత్తం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులేనని, వీరిలో సగం మంది త్రిపురవరం సెంటర్‌లో మిగతావారు కోదాడ సెంటర్‌లలో పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. నడిగూడెం మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు ఒక ప్రైవేట్ పాఠశాల ఉందని, వీటిలో ప్రభుత్వ పాఠశాలల నుండి 310 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. నడిగూడెంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మునగాల మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు, 4 ప్రైవేట్ పాఠశాలల ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల నుండి 297 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి 54 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానునట్లు తెలిపారు. మునగాలలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చిలుకూరు మండలంలో ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు ఒకటి ప్రైవేట్ పాఠశాల ఉందని, ప్రభుత్వ పాఠశాలల నుండి 255 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల ఉండి 68 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. చిలుకూరు మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారి ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియామకం చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరికీ సెల్‌ఫోన్ అనుమతి లేదని, అధికారులకు కూడా సెల్‌ఫోన్ అనుమతి లేదని చెప్పారు. విద్యార్థులు భయాందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.

## హద్దులు లేని రియల్ ఎస్టేట్ వ్యాపారం



మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో గ్రామానికి అనుకొని ఉన్నటువంటి వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. అట్టి భూమికి ఎటువంటి హద్దులు లేకుండా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామంలోని సర్వే నెంబర్ 494, 495 కలిగిన వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. సదరు వ్యక్తులు నిబంధనల మేరకు నాలా అనుమతి పొంది లే అవుట్ ఏర్పాటు చేయాల్సి ఉండగా దీనికి విరుద్ధంగా ప్లాట్లు అమ్ముతున్న అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆశతో హద్దురాళ్ల లేకుండా అమ్మేస్తున్నారు. దీనిపై గ్రామస్తులు గ్రామపంచాయతీ రెవెన్యూ పోలీసు శాఖకు సమాచారం చేసి వినతిపత్రాలు ఇచ్చిన ఫలితం శూన్యంగా మారింది. ఏదమైనాప్పటికీ అమాయక ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ అమ్ముకాలు జరుపుతు తెల్ల కాగితాలపై అగ్రిమెంట్‌లపై కొనోగులు చేసిన వారి నుండి 1/4 వంతు పైసలు కట్టించుకున్నట్లు తెలుస్తుంది. కొనుగోలు చేసిన వారు పర్మిషనల్ లేకపోవడంతో మునుముందు ఇబ్బందులు తప్పవని ముఖ్యంగా బ్యాంకు రుణాలు పొందకపోవడం, ఇంటి నిర్మాణానికి గ్రామపంచాయతీ అనుమతి లభించినట్లు పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. పర్మిషన్ లేకుండా చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో వైద్య శిబిరాలు

*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త*



మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కోసం లక్ష్మీదేవిగూడెం, రాఘవాపురం గ్రామాల్లో ఆదివారం ఆరో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా డా॥సరోజ హాజరు అయ్యారు. రెండు గ్రామాల్లో మెడికల్ క్యాంపు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామస్తులు అందరు వచ్చి వైద్యుల వద్ద ఆరోగ్య పరీక్షలను నిర్వహించుకుని పలు సలహాలు స్వీకరించారు. ఉచింగా సమకూర్చిన మందులను తీసుకున్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ వాలంటీర్స్, గ్రామస్తులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీటితో పాటు గ్రామంలో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తుల నుంచి మంచి స్పందన వచ్చిందని, ప్రొగ్రాం ఆఫీసర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్.పాండురంగా శర్మ, కో-ఆర్డినేటర్లు డా॥విజయలక్ష్మీ, స్రవంతి, ప్రతిభ, సంతోష్‌లతో పాటు వాటంటీర్లు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్ల అందజేత

*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త*



మండలంలోని పడమటి సోమారం గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థులకు తంతరపలిల రాందాస్‌గౌడ్ ఫౌండేసన్ ఆధ్వరయంలో సమ కూర్చిన పరీక్షా కిట్లను ఫౌండేషన్ చైర్మన్ తంతరపల్లి ప్రదీప్ కుమార్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు ఆల్వా భాస్కర్‌రెడ్డిలు అందజేశారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థికి రూ.2500లు, మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.5 వేలు నగదు అందజేయడం జరుగుతుందని ఫౌండేషన్ చైర్మన్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, ఆల్వ రామకృష్ణారెడ్డి, రాం కొండలరావు తదితరులున్నారు.

## తెలంగాణ గిరిజన కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన డా॥బెల్లయ్య నాయక్‌కు ఘన సన్మానము

*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త*



తెలంగాణ గిరిజన కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన డా॥బెల్లయ్య నాయక్‌ను ఆయన నివాసంలో ఆదివారం బీబీనగర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడావత్ రాజేందర్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార ్యక్రమంలో రాష్ట్ర కో-ఆర్డినేటర్ రాములు నాయక్, మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గణేస్ నాయక్, భువనగిరి మండల అధ్యక్షులు రమేష్ నాయక్, జనగాం జిల్లా అధ్యక్షులు నునావత్ సుమన్ నాయక్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, రెడ్డి నాయక్, బి.మధు, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి

*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త*

పదవ తరగతి వార్షిక పరీక్షలకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు. నేటి నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే పరీక్షలకు గాను మండల వ్యాప్తంగా నాలుగు పరీక్షా కేంర్ధఆలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. బీబీనగర్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు, కిడ్స్ కింగ్డమ్ ఉన్నత పాఠశాలలో 200 మంది, మాంటిసోరి ఉన్నత పాఠశాలలో 198 మంది, లిటిల్ బర్డ్స్ ఉన్నత పాఠశాలో 166 మంది మొత్తం 764 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 వరకు జరిగే పరీక్షలకు ఐదు నిమిషాలకు మించి ఆలస్యం కాకుండా హాజరు కావాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రికల్ పరికరాలు తీసుకరావవద్దన్నారు. ఆయా పాఠశాలలకు సంబంధించిన యూనిఫారాలను ధరించి రాకూడదని తెలిపారు.

## 29వ బూత్ అధ్యక్షునిగా మట్టపల్లి యాదగిరి

*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తాళ్లసింగారంలోని బిజెపి 29వ బూత్ స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్ ఆధ్వర్యంలో బూత్ కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్షునిగా మట్టపల్లి యాదగిరి ఎన్నికయ్యారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు చిలుకని మల్లేశం, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, దాసోజు భిక్షమాచిరి, కాసుల వెంకటేశం, ఎల్లంకి పాండు, నల్ల అంజయ్య, నల్ల శివప్రసాద్, బాతరాజు తరుణ్, సందగళ్ల కిరణ్, ఊడుగు శ్రీశైలం, బత్తుల జంగయ్య, పెద్దగోని జంగయ్య, అచ్చయ్య తదితరులున్నారు.

## క్రీడా విజేతలకు బహుమతి ప్రధానోత్సవం

*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*



యువతలో క్రీడా పోటీలు స్నేహపూర్వక వాతావరణంతో పాటు మానసిక, శారీరక దారుడ్యాన్ని పెంపొదింపజేస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. బూర లక్ష్మమ్మ-రాజయ్య ఫౌండేషన్ ఆద్వర్యంలో భువనగిరి పార్లమెంట్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌లో గెలుపొందిన విజేతలకు ఆదివారం బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, బత్తుల జంగయ్య, ఊడుగు వెంకటేశం, మైల నర్సింహా, ఆలె చిరంజీవి, దుర్గయ్య, నిర్వాహకులు తడిసిన మల్లారెడ్డి, బూర నవీన్, మల్సార్, ఓరగంటి భానుప్రకాష్, కేతరాజు మహేష్ తదితరులున్నారు.

## ఎంపిపి గుత్తా ఉమాదేవిపై అవిశ్వాస తీర్మాణానికి నోటీల జారీ

**సంస్థాన్‌నారాయణపురం,మార్చి17 ప్రభాతవార్త** సంస్థాన్‌నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డిపై ఏప్రిల్ 1వ తేదీన అవిశా ్వస తీర్మాణం పెట్టడానికి చౌటుప్పల్ ఆర్డిఒ శేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపిడిఓ ప్రమోద్ తెలిపారు. గత ఏడాది జులై 28న ఎంపిపిపై బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసిలు అవిశ్వాసనం పెడితే ఎంపిపి ఉమాదేవి హైకోర్టు నుంచి స్టే తెచ్చుకోవడంతో అవిశ్వాసం ఆగిపోయింది. ప్రస్తుతం హైకోర్టు స్టే కొట్టివేయడంతో ఏప్రిల్ 1వ తేదీన అవిశ్వాసం ప్రవేశపెడుతున్నామని ఎంపిటిసిలకు నోటీసులు అందజేశారు. కాగా బిఆంర్ఎస్ పార్టీకి 9 మంది ఎంపిటిసిలు, సిపిఎంకు ఇద్దరు, సిపిఐ పార్టీకి ఒక్క ఎంపిటిసి ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎంపిపిగా ఎన్నికైన ఎంపిపి ఉమాదేవి గత ఉప ఎన్నికల తర్వాత ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఎంపిటిసిలు ఎంపిపిపై అవిశ్వాసం పెట్టారు.

## భగత్‌సింగ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

: డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్




*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త*

భారత స్వాతంత్ర ఉద్యమంలో అతి చిన్న వయస్సులోనే ప్రాణాలు అర్పించి దేశ యువతకు ఆదర్శంగా నిలిచిన భగత్‌సింగ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకట్ అన్నారు. మండలంలోని ముగ్దంపల్లి గ్రామంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మొక్కలు నాటి ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్య ఉద్యమంలో భగత్‌సింగ్ రాజ్ గురు సుఖ్‌దేవులు కీలయ పాత్ర పోషించి అతి చిన్న వయస్సులోనే ప్రాణాలర్పించిన గొప్ప వీరుడన్నారు. సమాజంలో మతం మతోన్మాదం ముసుగులో యువత కొట్టుకుపోకుండా దేశ సమైఖ్యతను కాపాడాలని అనేక రకాలుగా బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేసి అనేక కుట్ర కేసులు అనుభవించి తమ ప్రాణాలర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల కార్యదర్శి బండారు శ్రావణ్‌కుమార్, బొడ్డు చంద్రశేఖర్, బండారు శివ, బండారు భరత్, అబ్దుల్లాపూర్ బాలనర్సింహా తదితరులున్నారు.

## ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కల్యాణోత్సవాలకు వచ్చే భక్తులకు వేసవి నుంచి రక్షణ కల్పించే విధంగా భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు సుర్కంటి మహేందర్‌రెడ్డి తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్‌బాబు, సుర్కంటి కనకారెడ్డి, కానుగు శేఖర్, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ తదితరులున్నారు.


### ప్రతికా ప్రకటనా

వలిగొండ మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన **గోగు రమేష్‌కి** చెందిన పట్టదారు పాసు పుస్తకం వలిగొండకు తన బైక్‌పై వచ్చి వెళ్తుండగా పడిపోయినది. దొరికిన వారు **9391461500** నెంబర్‌కు ఫోన్ చేయగలరు.




# వైభవంగా జలబిందెల గ్రామోత్సవం

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మితమై పలు దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం ప్రారంభమైంది. రెండ రోజైన ఆదివారం సీత లక్ష్మణ సమేత శ్రీ కోదండ రాముడు అన్నపూర్ణ సమేత బోలాలింగేశ్వర స్వామి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీకృష్ణుడు తదితర దేవతామూర్తుల విగ్రహాలను సర్వాంగ సుంద రంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని నాభిశిల బొడ్రాయి నుండి మహిళా భక్తులు నూతన బిందెలతో జలాన్ని తీసుకొని శోభయాత్రగా రామ్మూర్తి నగర్‌లోని యాగశాల వద్ద దేవతా మూర్తుల విగ్రహాలకు జలదివాసం కన్నుల పండుగగా నిర్వహించారు. వేద పండితులు బొర్ర వాసుదేవాచారయులు ఆధ్వర్యంలో పుణ్యాహవాచనం, రక్షాబంధన్ అగ్ని మధనం, అగ్ని ప్రతిష్టపన, జలాధిహోసనం తదితర కార్య క్రమాలను నిర్వహించారు. యాగశాలలో ఏర్పాటు చేసిన హోమ గుండాల వద్ద 200కు పైగా జంటలు యాగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ప్రతిష్ట చేయబోయే విగ్రహాలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరై జలాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, నాగు బండి రంగనాధన, నందగోపాల్, అరవింద్, ప్రతిష్ట నిర్వవహణ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మితిమీరిపోతున్న నీటి సమస్యతో ప్రజల అవస్థలు

**అనంతగిరి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అమీనా బాద్ గ్రామం ఏడవ వార్డులో నీటి సమస్యలు ఎక్కువగా ఉండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ వార్డుకు చెందిన అంకతి పూర్ణయ్య ఆరోపించారు. కనీస అవసరాలు తీర్చుకునేందుకు నీళ్ల లేవని, తమ బజారులో గ్రామ పంచాయతీ నల్లని ఏర్పాటు చేసి నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆయన అన్నారు. గ్రామ ప్రధాన సెంటర్‌లో ఉన్న మంచినీటి బోరు రిపేర్లు ఉండి రోజుల తరబడి ఉన్నప్పటికీ దానిని రిపేరు చేయించకుండా వదిలేయడంతో కొన్ని కుటుంబాలు నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిని గ్రామపంచాయతీ నల్ల కనెక్షన్ ఇవ్వమని రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న స్పందించకపోగా నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# పది పరీక్షలకు సర్వసిద్ధం

**మునగాల ప్రభాతవార్త:**



పది పరీక్షలకు సర్వసిద్ధమైనట్లు ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. ఆ ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలో 11 ప్రభుత్వ పాఠశాల నాలుగు ప్రైవేట్ పాఠశాలలు ఉన్నట్లు చెప్పారు. పదవ తరగతి పరీక్షలకు రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మొత్తం 351 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల న్యూ ప్రజ్ఞ హై స్కూల్ ప్రైవేట్ పాఠశాలలో పది పరీక్షలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్ష నిర్వహణలో ఇద్దరు చీఫ్ సూపర్డెంట్లు, ఇద్దరు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, 20 మంది ఇన్విజిలేట్లు హాజరు అవుతున్నారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు చెప్పారు.

# 76 కేజీల తూకం అమలు చేయాలి

**నడిగూడెం,మార్చి17,ప్రభాతవార్త** యాసంగి వరికోతలు ప్రారంభం అయిన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం కావడంతో ధాన్యం నికరబస్త 76 కేజీల తూకం అమలు చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఈ మేరకు ప్రభుత్వానికి విన్నవించినట్లు పేర్కొన్నారు. 76 కేజీల తూకం అమలు చేయాలని, రైస్ మిల్లర్లు, అఖిలపక్ష రైతు సంఘాలు, సివిల్‌సప్లై రెవెన్యూ అదికారులు చర్చించి తీర్మానం చేసినప్పటికి నేటికి అమలు చేయకపోవడంతో రైతులు దోపిడికి గురవుతున్నారని అన్నారు. క్వింటాలకు రూ.500లు బోనస్ ఇవ్వాలని అన్నారు. పశువుల సంతకే పరిమితం అయిన కోదాడ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గ్రామాల్లో మధ్యదళారీలను అరికట్టాలన్నారు. యాసంగి ధాన్యం చేతికి వస్తున్నందున వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని 76 కేజీల తూకం అమలు చేయాలని కోరారు.

# ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో ఉపయోగకరం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



మార్షల్ ఆర్ట్స్‌లో కరాటే శిక్షణ ఆత్మరక్షణ కోసం ఎంతో ఉపయోగపడుతుందని దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎస్సై కేశవరావులు అన్నారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద పీహెచ్‌సీ క్రీడామైదానంలో కరాటే ట్రైనింగ్ ముగింపు, ప్రదర్శన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొన్నారు. మూడు నెలల పాటు కరాటేలో శిక్షణ పొందిన కస్తూరిభా ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు, కరాటే ప్రదర్శన సాహస విన్యాసాలు నిర్వహించారు. వారి ప్రదర్శన మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. కరాటే శిక్షణ ఇచ్చిన గురువు బన్ని మాస్టర్‌ను వారు అభినందించారు. ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ట్రైనింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్‌లు శేఖర్, శ్రీధర్, పీఈటీ అన్నపూర్ణ, ముద్దరాజు, వీరభద్రం, కోటేశ్వరరావు, నాగార్జున, వెంకన్నబాబు, బీఆర్ఎస్ నాయుడు ఎం.డీ.జానిపాషా, మాజీ సర్పంచ్‌లు సరియం సీతారాం, వర్సా చిన్నారావు, ఆదినారాయణ, సర్వర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి

**ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :**



భారతీయ జనతా పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని బిజెపి ములుగు మండల అధ్యక్షులు గాదం కుమార్ అన్నారు. ములుగు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్తకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలో బిజెపి విజయ పరంపర కొనసాగుతుందని తెలిపారు. భారత దేశంలో నరేంద్రమోడీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాగా ఈ సందర్భంగా ములుగు మండల కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులు గాదం కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రధాన కార్యదర్శిగా బైకానీ మహేందర్, కొత్తపల్లి విజేందర్, ఉపాధ్యక్షులుగా ఏరువా పాపిరెడ్డి, పేరబోయిన హేమాద్రి, యాద సంపత్, లింగంపల్లి రవీందర్ రావు, గొంగళ్ల కట్టయ్య, కోశాధికారిగా యాట సాగర్, కార్యదర్శిగా చంద్రగిరి బిక్షపతి, మచ్చిక రవి, శ్రీలమంతుల చంద్రాచారి, ప్రచార కార్యదర్శి నల్లాని జితెందర్ రావు, మూల జగదీష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గుండెబోయిన శ్రీహరి, మహిళా మోర్చ అధ్యక్షురాలు బద్దుల లక్ష్మీ, కిసాన్ మోర్చా అధ్యక్షులు కొత్తకొండ రామన్న, దళిత మోర్చా అధ్యక్షులు మేకల రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# తొలగిస్తున్న పార్టీల ఫ్లెక్సీలు


**నడిగూడెం, మార్చి17,ప్రభాతవార్త :**



లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం అధికారులు ఎన్నికల కోడ్ అమలుపై దృష్టి సారించారు. నడిగూడెం, బృందావనపురం, సిరిపురం, రామాపురం, రత్నవరం, వల్లాపురం, తదితర గ్రామాల్లో వివిధ పార్టీల ఫెక్సీలను, ఫోల్డింగ్‌లను తొలగించారు. గోడలపై రాసిన పెయింటింగ్‌లను తొలగించారు. వివిధ పార్టీల ప్రజాప్రతినిధుల ఫోటోలను కార్యాలయాల్లో ఉండకుండా తొలగించారు. విగ్రహాలకు, స్థూపాలకు ముసుగులు వేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల కోడ్ అమలుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్ఇమామ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కమీషనర్‌గా ఎన్నిక పట్ల హర్షం

**చిలుకూరు, మార్చి17, ప్రభాతవార్త :**



చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన శ్రీమంత్రిప్రగడ హనుమంతరావు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో రాష్ట్ర దేవాదాయ శాఖ నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు బేతవోలు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కమీషనర్ తల్లి మంత్రిప్రగడ ప్రమీల, సోదరుడు రమేష్, మేనల్లుడు కీర్తన, శ్రీరామ సేవా ప్రతినిధులు బత్తిని శ్రీనివాస్, కందనబోయిన సైదులు, ఉద్దుపల్లి పరుశురాం, నాగరాజులు, అభినందనలు తెలిపారు.

# ఈనెల 20న అన్న ప్రసాద వితరణ

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** పట్టణంలో పునర్నిర్మాణం గావించుకుని శ్రీ కోదండ రామాలయంలో పలు దేవతా విగ్రహాలను ప్రతిష్టించనున్న నేపథ్యంలో ఈనెల 20న పట్టణంలోని పలు ప్రాంతాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రతిష్ట నిర్వాహక కమిటీ సభ్యులు పైడిమర్రి నారాయణరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లోపల టిటిడి కళ్యాణ మండపంలో శ్రీమన్నారాయణ కాలనీలో కట్టకమ్మ గూడెం రోడ్డు లోపల పెరిక హాస్టల్‌లో సూర్యాపేట రోడ్డు లోపల కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో ప్రధాన రహదారిపై గల బాలుర ఉన్నత పాఠశాలలో గుడిబండ రోడ్డులో గల గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో నాగు బండి రామ్మూర్తి నగర్‌లో గల యాగశాల ఆవరణలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణ పరిసర ప్రాంత భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# కాంగ్రెస్‌లో చేరిక

**నడిగూడెం,మార్చి17,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన బీఆర్ఎస్ నాయకులు నక్కా సతీష్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండు శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ గుండు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహేందర్, నర్సిరెడ్డి, నాగరాజు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థను సజావుగా నడపడానికి యూనియన్లు బలపడాలి

నార్కట్‌పల్లి, మార్చి 17 (ప్రభాతవార్త)

అధికారంలోకి రాగానే కార్మికులకు పెద్దపీట వేస్తామన్న గత ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను తీర్చకపోగా యూనియన్లను నిషేధించి వారి నోరు నొక్కేశారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో ఐఎన్ టియుసి, ఎస్‌డబ్ల్యుయు వంటి సంఘాలను బలోపేతం చేసి కార్మికులకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండేందుకు సమాయత్తం కావాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని వివేరా హోటల్‌లో ఐఎన్‌టియుసి, ఎస్‌డబ్ల్యుయు, ఆర్టీసి రీజియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు మంత్రి శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యం లో అన్ని విభాగాలు బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ



అనుబంధ విభాగమైన ఐఎన్‌టియుసి బలోపేతం చేసి ఆర్టీసి గుర్తింపు సంఘంగా ఏర్పడేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తాను కూడా ఇందుకు పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. నార్కట్‌పల్లి ఆర్‌టిసి డిపో పునరుద్ధరణకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ద్వారా కృషి చేస్తున్నామన్నారు. గత పది సంవత్సరాల నుండి కేసీఆర్ పాలనలో గుర్తింపు పొందిన అన్ని సంఘాలు చాలా కుంటుపడి మునియన్లు లేకుండా కార్మికులు ఎన్నో ఇబ్బందు లు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎన్ టియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ మహమ్మద్. కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, జిల్లా నాయకులు కత్తుల యాదయ్య, రుద్రోజు శేఖర్, చంద్రయ్య, మాజీ జడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ సర్పంచ్‌లు పుల్లెంల అచ్చాలు, సిద్దగోని స్వామి గౌడ్, నేతగాని కృష్ణ, , సట్టు సత్తయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సమ్మద్ , గడుసు శశిధర్ రెడ్డి, వేముల నరసింహ, బోయపల్లి భూషన్, పైళ్ళ శేఖర్ రెడ్డి, ముద్దం వెంకన్న, జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీఆర్ విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్, మార్చి 17, (ప్రభాతవార్త):-

స్థానిక నకిరేకల్‌లోని ఎస్‌వీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నకిరేకల్‌లో ఎస్‌వీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్‌లు హాజరై మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంతరం విద్యారంగ సమస్యల పట్ల పోరాటాలు నిర్వహించడమే గాక ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ఇంటర్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో మండలస్థాయిలో ఎస్‌వీఆర్ పాఠశాల విద్యార్థులు ఎన్ మనీ సాయి మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి ఎన్ జోషితలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ కార్యదర్శి ముస్కు రవీందర్ ఎస్వీఆర్ పాఠశాల కరస్పాండెంట్ బి. కన్నయ్య గౌడ్, పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, విజనరి శ్రీపతి రెడ్డి మరియు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, మార్చి 17, (ప్రభాతవార్త):

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి బావ ఆనగంటి కృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహ్మాగౌడ్ స్థానిక నాయకులతో కలిసి హాజరై కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలువేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, కార్యదర్శి చిరగోని శ్రీశైలం నాయకులు బీమల వీరేశం, ఏనుగు సుధాకర్‌రెడ్డి, మారగోని యాదయ్య, అరూరి నర్సింహ్మా, కాటం సత్తయ్య, జనగాం సత్యనారాయణ, కర్నుటి మల్లారెడ్డి, అంతటివెంకటేశం, సుర్కంటి శంకర్‌రెడ్డి, గుర్రం జంగయ్య, దేశబోయిన మల్లేష్, వీరమల్ల మల్లేష్, గోలి ఆంజనేయులు, మాస రమేష్, వట్టిపల్లి మల్లేష్, దొండ యాదయ్య, కొరగోని చెన్నయ్య, చెరుకు నరేష్, మంకాల శ్రీను, గోలి సురేష్, బైకాని స్వామి తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నార్కట్‌పల్లి, మార్చి 17 (ప్రభాతవార్త)



మండలంలోని అక్కెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలనే యుద్ధానికి ఆయుధాలవంటి పరీక్ష ప్యాడ్లను, పెన్సిళ్ళు, పెన్నులను అందజేసి పరీక్షలలో మంచి ఉత్తీర్ణతను సాధించాలని విద్యార్థులకు సూచించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మాజీ చైర్మన్ మిడిదొడ్డి లింగయ్యలు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు కడారి మల్లేష్, బెక్కంటి గణేష్, అక్కెనపల్లి సత్తయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల ఇబ్బందులను తీర్చండి

నార్కట్‌పల్లి, మార్చి 17 (ప్రభాతవార్త)



మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ గ్రామానికి చెందిన నియోజకవర్గ నాయకుడు మేడబోయిన కళ్యాణ్ యాదవ్ మరియు నాయకులు ఆదివారం స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశంను కలిసి వివరించారు.గ్రామంలోని నీటి సమస్య, రైతులకు కావలసిన ఏకెపి సెంటర్ వంటివి లేక పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో గ్రామ యువజన అధ్యక్షుడు నరేష్, కోశాధికారి అంతటి భాను తదితరులు ఉన్నారు.




# పేద విద్యార్థికి లాప్ టాప్ అందజేత

–గాజుల సుకన్య శ్రీనివాస్

నకిరేకల్, మార్చి 17, (ప్రభాతవార్త):-



నకిరేకల్ పట్టణం 4వ వార్డు సంతోష్ నగర్‌కు చెందిన ఇంజనీరింగ్ చదువుతున్న నిరుపేద విద్యార్థి పర్సబోయిన గణేష్‌కు తన చదువు నిమిత్తం లాప్ టాప్‌ను అందజేసిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మరియు నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోగికార్ పరమేష్, పగిళ్ల వెంకన్న, మహిళ జిల్లా కార్యదర్శి బండగొర్ల సుజాత మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పది పరీక్షలు

**పరీక్ష రాయనున్న 473 మంది విద్యార్థులు**

చిట్యాల రూరల్, మార్చి 17, (ప్రభాతవార్త): చిట్యాల మండల పరిధిలో నేటి నుంచి ఈనెల 30వరకు జరగనున్న పది పరీక్షలకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల పరిధిలో మొత్తం 3 పరీక్ష కేంద్రాల్లో 473 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో 268 మంది బాలురు, 205 మంది బాలికలున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 299 మంది విద్యార్థులు (178 మంది బాలురు, 121 మంది బాలికలు) ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 174 మంది విద్యార్థులు ( 90 మంది బాలురు, 84 మంది బాలికలు) పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రీన్‌గ్రోవ్ హై స్కూల్, న్యూలిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈమూడు పరీక్షా కేంద్రాలల్లో 37 మంది ఇన్విజిలెటర్లను నియమించాలి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులను 8.45 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. నిమిషం ఆలస్యం నిబంధన లేదుము ఆలస్యమైన వారికి ఐదు నిమిషాల వెసులుబాటు ఉంది.

# నేటి నుండి పది పబ్లిక్ పరీక్షలు

...అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

చండూరు,17మార్చి,(ప్రభాతవార్త):



నేటి నుండి పదవ తరగతి పరీక్షలు జరుగనుండగా, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి గురువారావు తెలిపారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా బాలికలు 299మంది, బాలురు 358 మంది మొత్తం 657 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.ఇందుకు గాను గట్టుప్పల్‌లో ఒకటి, చండూరులోని సన్‌షైన్, గాంధీజీ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ పరీక్షల పర్యవేక్షణకుగాను నలుగురు చీఫ్ సూపరింటెండెంట్లు, నలుగురు డిపార్ట్‌మెంటల్ అధికారులు, 36మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారని తెలిపారు.ఉదయం 9:30 నిముషాలనుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష జరుగుతుందని ,విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు.

# పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల






**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:-**

నల్లగొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. శనివారం కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన నేపథ్యంలో ఆదివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మరియు మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 18న పార్లమెంట్ ఎన్నికల గజిట్ నోటిఫికేషన్ విడుదలవుతుందని, ఏప్రిల్ 25న నామినేషన్ దాఖలు చేసేందుకు చివరి తేదీగా నిర్ణయించడం జరిగిందని, 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మే 13న జరుగుతుందని, జూన్ 4వ తేదీన దేశవ్యాపర్తంగా పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉంటుందని ఆమె వెల్లడించారు. నల్లగొండ జిల్లాలో మొత్తం 1766 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 46 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించామని, 30 ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు, 30 మహిళా నిర్వహణ పోలింగ్ కేంద్రాలు, 6 యూత్ పోలింగ్ కేంద్రాలు, మరో 6 పిడబ్ల్యుడి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు ఆమె వెల్లడించారు. 14.9 లక్షల ఓటర్లు ఉండగా, 7.35 లక్షల పురుష ఓటర్లు , 7.54 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, కొత్తగా 52,000 మంది ఓటర్లు నమోదయ్యారని తెలిపారు. హోమ్ ఓటింగ్ కోసం ఆదివారం నుండి ఫార్మ్ 12-డి అందుబాటులో ఉంచడం జరిగిందని, ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సాక్ష్యం యాప్ ద్వారా దరఖాస్తు చేసే సంచాలకులు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలలో 80 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లకు హోమ్ ఓటింగ్ సౌకర్యం ఉండేదని, దానిని కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికలలో 85 సంవత్సరాలకు పెంచినట్లు ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది, ఈవీఎంలు, వివి ప్యాడ్లు అన్ని సిద్ధంగా ఉన్నాయని, ఎన్నికల వ్యయాన్ని నిర్వహించేందుకు జిల్లా కోపరేటివ్ అధికారి నోడల్ అధికారిగా ఎక్స్పెండీచర్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎఫ్ ఎస్‌టి ఎస్ఎస్‌టి, విఎస్‌టి బృందాలు ఇది వరకే వారి పనులను మొదలు పెట్టాయని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఆవరణలను, స్థలాలను అధికారిక కార్యాలయాలను ఎన్నికల ప్రచారం కోసం వాడకూడదని,

ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులను సి-విజిల్‌తో పాటు, 1950 కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసి చెప్పవచ్చని ఆమె పేర్కొన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ఎన్నికలలో విధులు నిర్వహించే సిబ్బంది అందరికీ పోస్టల్ బ్యాలేట్‌ను వినియోగించుకోనే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల వ్యయ నిర్వహణలో భాగంగా రాజకీయ పార్టీలు పాంప్లెంట్లు, పోస్టర్లు తదితర వాటికి ముందస్తు అనుమతి తీసుకోవాలని, అలాగే వాటిలో ఎదుటివారిని రెచ్చగొట్టే విధంగా మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ముద్రించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్ పై యాక్షన్ తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకుని ఎన్నికల ప్రచారం చేయకూడదని, అదే విధంగా ఏవైనా వేడుకలను ఎన్నికలకు అనుకూలంగా మార్చుకోకూడదని, నామినేషన్ల సందర్భంగా 3 వాహనాలకు మించి వినియోగించరాదని, ప్రైవేట్ ఆవరణలో ఏదైనా ప్రచారానికి సంబంధించి వాడుకున్నట్లయితే యజమాని ముందస్తు అనుమతి త్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరక పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి శనివారం నుండి అమల్లోకి వచ్చిందని, ఇందుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా హోర్డింగులు, పోస్టర్లు బ్యానర్లు వంటి వాటిని తొలగొంచడం జరుగుతుందని, 72 గంటల్లో పూర్తిగా వీటిని తీసివేస్తామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఏ ఒక్కరు 50 వేల రూపాయలకు మించి నగదును తీసుకువెళ్ళ వద్దని, ఒకవేళ తీసుకువెళ్ళవలసి ఉంటుందని, ఎక్కడైనా డబ్బు స్వాదీనం చేసుక్నుట్లయితే జిల్లా స్థాయిలో గ్రీవెన్స్ కమిటీ వాటిని పరిశీలించిన తర్వాత విడుదల చేస్తుందని తెలిపారు. ఏదైనా ర్యాలీ తీయాల్సి వస్తే పది వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని 10 దాటితే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఆమె తెలిపారు. స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి, బిఎస్పీ నుండి ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్ పాషా, బిజేపి ప్రధాన కార్యదర్శి లింగస్వామి, ఎంఐఎం కోశాధికారి గౌస్ మహమ్మద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నల్లగొండ అశోక్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుండి పిచ్చయ్య ఈ సమావేశానికి హాజరయ్యారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున అన్ని టెలివిజన్ చానల్లు,వార్త పత్రికలలో ప్రభుత్వ పథకాలపై ప్రకటనలు ప్రసారం చేయడం, ప్రచురించడం వంటివి నిలిపివేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అదికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కేంద్ర ఎన్నికల సంఘం పార్లమంట్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిందని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలమేరకు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అన్ని రకాల ప్రకటనలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయటం, ప్రచురించడం నిలిపివేయాలని, అలాగే ప్రభుత్వం సాధంఇచిన విజయాలను సైతం ప్రచురించవద్దని, అలా కాదని ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘింస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తిలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన అడ్వర్టైజ్మెంట్లు, ప్రభుత్వం సాధించిన విజయాలు వంటివి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో ప్రచురించడం వంటివి నిలిపివేయాలని స్పష్టంగా కోరారు.

**జిల్లా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ.......** పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అంధించాలని కోరారు. ఈ ఎన్నికలలో పోలీస్ తరపున ఎక్కువ తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, సి-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు ర్యాలీలు నిర్వహించకూడదని, సువిధ ద్వారా మంఉదస్తుగానే వీటన్నిటికి అనుమతులు తీసుకోవాలని తెలియజేశారు. ఎన్నికల సమయంలో ఎవరైనా 50 వేలకు మించి నగదును తీసుకు వెళ్ళవలసి వస్తే ఖచ్చితమైన ఆధారాలను వెంట ఉంచుకొని తీసుకువెళ్ళాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా స్వాదీనం చేసుకున్న నగదును జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఫిర్యాదుల కమిటీ ద్వారా విడుదల చేయడం జరుగుతంఉదని, సరైన సాక్ష్యాలు చూపించిన తర్వాత విడుదల చేస్తారని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీసీ కెమెరాలు పెంచడం జరిగిందని ,ఎవరు ఎవరిని మోసం చేయవద్దని ఒకవేళ అలాంటివి తమ దృష్టికి వస్తే కఠిన చర్యలుతీసుకుంటామని ఎన్నికల్లో శాంతిభద్రతలకు గట్టి బందోబస్తును ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించినట్లు ఆమె పేర్కొన్నారు. డి.ఆర్.ఓ.డి రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంటేశ్వర్లు, మీడియా రిలేషన్స్ నోడల్ అధికారి, ఇండస్ట్రీస్ జిఎం.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

**-చేరుపల్లి గిరీష్ అకాల మరణం తీరని లోటు**

***మునుగోడు, మార్చి 17, ప్రభాతవార్త:-***





చిన్ననాటి స్నేహితులు...కలిసిమెలిసి ఆటటాడుకుంటూ చదువుకున్నారు తిరిగి పెద్దది ఎవరి వారి జీవితాల్లో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అకాల మృతి చెందాడని విషయం తెలిసి చలించి పోయారు. ఎలాగైనా స్నేహితుడు కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయగలిగినంత సహాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తలా కొంత నగదును సేకరించి మొత్తాన్ని (50,500 రూపాయలు) మిత్రుడు చెరుపల్లి గిరీష్ యొక్క తల్లిదండ్రులకు అందజేశారు. వారి యొక్క కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చి మేము అండగా ఉంటామని భరోసాన్విడం జరిగింది. మిత్రులు శ్రీనివాస్ రెడ్డి, పెరుమండ్ల ప్రణయ్ కుమార్, ప్రవీణ్, మహేష్, స్వామినాథ్, రాంబాబు, శరత్ కుమార్, శివశంకర్, నారగోని కిరణ్, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హారిస్ పంపిణీ

***నల్లగొండ అర్బన్, మార్చి 17, ప్రభాతవార్త:-***

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని 30వ వార్డ్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీ, తులసి నగర్, ఉస్మాన్‌పుర విధుతలలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఉపవాస దీక్ష విరమణ ఆదివారం సాయంత్ర సమయంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అద్యక్షులు షేక్ జహంగీర్ బాబా ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి హారీస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అన్నారు. ప్రభుత్వం ఆద్వర్యంలో ఇఫ్తార్ విందులు, తోఫాలు, అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సలీం, అజమత్, సజ్జద్,సల్మాన్, అజర్, సాజిద్ మరియు పాల్గొన్నారు.



## బీసీ సమాజ్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ల ఆవిష్కరణ

### బీసీలు రాజ్యాధికారం సాధించాలి

### బీసీ సమాజ్ స్టేట్ వైస్ ప్రసిడెంట్ ఏ.దేవేందర్

***ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :***

చట్ట సభల్లో బీసీలు రాజ్యాధికారం కోసం సంఘటితంగా పోరాడాలని బీసీ సమాజ్ స్టేట్ వైస్ ప్రసిడెంట్, కుమ్మర్ల సంఘం ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు ఆశాడపు దేవేందర్ అన్నారు. కుమ్మర్ల సంఘం జిల్లా కార్యాలయంలో ఆశాడపు దేవేందర్ ఆధ్వర్యంలో బీసీ సమాజ్ క్యాలెండర్, కుమ్మర్ల సంఘం క్యాలెండర్‌లను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశాడపు దేవేందర్ మాట్లాడుతూ బీసీలు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఎదగాలని ఆయన సూచించారు. బీసీలు రాజకీయంగా ఎదగాలని, ఏ రాజకీయ పార్టీ అయినా రాజకీయంగా జనాభా దామాష ప్రకారం టికెట్‌లు కేటాయించాలని అన్నారు. కుమ్మర్ల తో పాటు బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు రూపొందించి ఆదుకోవాలని ఆశాడపు దేవేందర్ ప్రభుత్వాన్ని కోరారు. బీసీ కార్పొరేషన్ కు కోట్లాది రూపాయలు కేటాయించి వారి సంక్షేమానికి కృషిచేయాలని ఆయన తెలిపారు.

# పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ టికెట్ గడ్డం వంశీకృష్ణకే ఇవ్వాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసేందుకు గడ్డం వంశీకృష్ణకే టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ లీడర్ పి.మల్లికార్జున్ ఒక ప్రకటనలో అధిష్టానాన్ని కోరారు. సుదీర్ఘ కాలంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ అభివృద్ధి కోసం దివంగత మహానేత కాకా వెంకటస్వామి, ఆయన కుమారుడు వివేక్ ఎంతో కృషి చేశారని, వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని వచ్చిన వంశీకృష్ణ పెద్దపల్లి లోక్ సభకు కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తే ఎంపీగా గెలుపు సునాయాసమవుతుందని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో బొగ్గు గనుల్లో పని చేసిన సింగరేణి కార్మికులకు పెన్షన్ విధానాన్ని కాకా వెంకటస్వామి కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో తీసుకు వచ్చారని, వివేక్ ఎంపీగా ఉన్న సమయంలో మూసివేసిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని అప్పటి ప్రధాని మనోహన్ సింగ్‌ను ఒప్పించి



రూ.10వేల కోట్ల అప్పును మాఫీ చేయించి, బిఐఎఫ్ఆర్ నుంచి బయటపడేశారని తెలిపారు. దీని వల్లనే నేడు తిరిగి గ్యాస్ ఆధారంగా రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్ఎఫ్‌సిఎల్) ప్రారంభమైందని ఆయన గుర్తు చేశారు. అలాగే పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రాముగుండం, మంచిర్యాల, పెద్దపల్లి, ఓదెల, బెల్లంపల్లి, మందమర్రి తదితర ప్రాంతాలలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జీల నిర్మాణం, రోడ్ల విస్తరణకు కాకాతోపాటు వివేక్ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. విశాక చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పార్లమెంట్ పరిధిలోని చాలా గ్రామాల్లో బోర్‌వెల్‌ల నిర్మాణం చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి సమస్యను తీర్చాలని, వేలాది స్కూళ్లల్లో పిల్లలు కూర్చోవడానికి బెంచీలు కూడా సమకూర్చారని ఆయన తెలిపారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అమర్చేందుకు వీలుగా గోదావరిఖనిలో లయన్స్ క్లబ్‌కు అనుబంధంగా భవనాన్ని నిర్మించి వివేక్ తన ఉధారతను చాటారని పేర్కొన్నారు. అలాంటి కాకా, వివేక్ కుటుంబ వారసత్వంగా ప్రజా సేవే ప్రధాన లక్ష్యంగా ముందుకు వస్తున్న కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని ఆయన అధిష్టానాన్ని కోరారు.

# రిజర్వేషన్లు అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సంపాదించిన వారు సైతం రిజర్వుడు స్థానాలను ఆశించడం సిగ్గు చేటు

- మాదిగ సామాజిక వర్గానికి చెందిన గజ్జెల కాంతానికే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి
- ప్రజా సంఘాల జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అంబేద్కర్ ఆశయాలను తమ స్వార్థానికి ఉపయోగించుకొని ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు ఎదిగిన వ్యాపారులకు పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని కేటాయించి మాదిగలకు అన్యాయం చేయవద్దని మాదిగ శక్తి వ్యవస్థాపకులు, తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సన్నీ మాట్లాడుతూ వ్యాపారాలు, హోదాల కోసం రిజర్వేషన్లను వాడుకునే వారిని దూరం పెట్టాలని, ఉద్యమ నేపథ్యం కలిగిన ప్రజా సంఘాల జెఎసి నాయకుడు గజ్జెల కాంతానికే పెద్దపల్లి పార్లమెంట్ సీట్‌ను ఖరారు చేయాలని అన్నారు. దీనిలో భాగంగా ఇటీవల గాంధీ భవన్‌లో వెయ్యి మాదిగ డప్పులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి



శ్రీధర్‌బాబు, ఇతర మంత్రులకు విన్నవించినట్లు తెలిపారు. తెలంగాణలో కుటుంబ పాలనను అంతమొందించేందుకు విధంగానే, కాంగ్రెస్ పార్టీలో సైతం కుటుంబ రాజకీయాలను మట్టిలో కలపాలని డిమాండ్ చేశారు. చాలా ఏళ్లుగా మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారన్న ఆయన రానున్న ఎన్నికల్లో గజ్జెల కాంతం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తే మాదిగలతోపాటు అన్ని వర్గాల మద్దతు కూడా పొందే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరలో ఎఐసిసి కార్యాలయంముందు మాదిగ డప్పులతో ప్రదర్శన చేపట్టనున్నట్లు వివరించారు. రిజర్వేషన్లను అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సంపాదించిన వారు సైతం రిజర్వుడు స్థానాలను ఆశించడం సిగ్గుచేటని వివర్శించారు. మాదిగేతరులకు టికెట్ కేటాయించి, మాదిగలను అణగదొక్కే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి జిల్లా అధ్యక్షులు పొన్నం సత్తయ్య గౌడ్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, శక్తి జిల్లా కన్వీనర్ కళ్లెపల్లి రవి మాదిగ, దూడ భూమయ్య, సముద్రాల అజయ్, గజ్జెల ఆనంద రావు, సుద్దాల లక్ష్మణ్, గోషిక శంకర్, కొయ్యడ వినోద్, చొప్పదండి లక్ష్మణ్, మాచర్ల బబ్లూ, ఆర్ణకొండ ఈశ్వర్ దాస్, పల్లూరి నాగరాజు, సతీష్, కె.రవి, గండి గణేష్, కాసరపు కిరణ్, రాచపల్లి సాగర్, సలిగంటి సాగర్, మారంపల్లి సారయ్య, సనీగారపు రాజమల్లయ్య, మహేష్, కొమురమ్మ, బిక్షపతి, నగేష్, సందీప్, శ్రీశైలం, హన్మంతు, లింగయ్య, భూమయ్య, అంజయ్య, కాంతయ్య తదితరులున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పని చేయాలి

- మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల
- మోసపూరిత మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్
- జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్
- ముత్తారంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ముత్తారం, ప్రభాతవార్త.** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఆదివారం ముత్తారం మండల కేంద్రంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ మంథని ఇన్‌ఛార్జి, పెద్దపల్లి చైర్మన్ పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు. మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని, పల్లెలు పట్టణాలతో పోటీ పడ్డాయని, ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం, తాగు, సాగునీరు అందించిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలని అబద్ధపు మాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, వంద రోజులని చెప్పి ఏ పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు పరచలేదని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ఎంపిపి సుదాటి రవీందర్ రావు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప, మాజీ ఎంపిపి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణా రెడ్డి, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, సింగల్ విండో డైరెక్టర్లు, మహిళలు, కార్యకర్తలున్నారు.



# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఆర్యవైశ్యులు చిరకాల కోరిక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు ఆదివారం ఎలిగేడు మండలంలోని ఆయన స్వగృహంలో ఆర్యవైశ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాల్వ సుజాతను చైర్మన్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీట్లను పంచారు. ఈ కార్య క్రమంలో ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఎల్లంకి రాజేశం,తాటిపెల్లి సతీష్‌బాబు.మాడూరి మల్లేశం, మల్యాల రమణయ్య,పాత మారుతి,కేశెట్టి విద్యాసాగర్,మండల కోశాధికారి కేశెట్టి నాగభూషణం, లక్ష్మణ్, కుమార్, లింగమూర్తి, రవికుమార్, గంప రాజశేఖర్, గంప రాజశేఖర్, భాస్కర్, తిరుపతయ్య, శ్రీనివాస్, జనార్ధన్, పృథ్వి, విక్రమ్, మణికంఠ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నేటి నుండే పదవతరగతి పరీక్షలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



విద్యార్థులకు తొలిమెట్టిగా భావించే 10వ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమవుతున్నాయి. పరీక్షల ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డివో రమేష్ తెలిపారు. ఎలిగేడు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగే పరీక్షలకు 88 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేశారు. పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు సన్నద్ధము చేయాలని ప్రభుత్వం ఆదేశాలను కొంతమంది ఉపాధ్యాయులు సంక్రమంగా నిర్వహించ లేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు సహకారము అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచి పాఠశాలకు పేరు తీసుకు రావాలని ఉపాధ్యాయులు రహస్యంగా నిర్ణయం తీసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం మాల్ ప్రాక్టీస్ జరగకుండా పక్కడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తారా లేదా ఉత్తీర్ణత శాతం పాఠశాల పేరు కోసం చూస్తారా వేచి చూడవలసింది.

# వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా ముత్తినేని వీరన్నను ప్రకటించడం హర్షనీయం

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా పెరిక కులానికి చెందిన ముత్తినేని వీరన్నను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్, పెరిక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఒక వైపు పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా పెరిక కులానికి చెందిన ముత్తినేని వీరన్న ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెరిక కులస్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందనడానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి, పరిశ్రమలు, శ్యాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ముత్తారం మండల పెరిక కుల సంఘం కులస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం నాయకులు గొర్ల వెంకన్న, గొర్ల రాజమల్లు, అలిశెట్టి సురేష్, దుండే రాజేందర్, అలిశెట్టి మహేష్, అలిశెట్టి హరిష్ తదితరులున్నారు.




# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాల్సిందే

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జండగే**

**గుండాల/భువనగిరి ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తనా నియమాళిని ప్రతి ఒక్కరు పాటించాల్సిందేనని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. ఆదివారం ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై భువనగిరి పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను వివరిస్తూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. షెడ్యూల్ విడుదల కాగానే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని, మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సువిధ పోర్టల్ ద్వారా రాజకీయ పార్టీలకు, అభ్యర్ధులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతిలిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలు పని చేస్తాయన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతిక్రమణలపై ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సీ విజిల్ యాప్ ద్వారా చేయవచ్చుని, ఫిర్యాదుల స్వీకరించేందుకు కంట్రోల్ రూము ఏర్పాటు చేస్తున్నామని, సి-విజిల్ యాప్‌లో చేసిన ఫిర్యాదును 100 నిమిషాలలో చర్యలు తీసుకుంటారని తెలిపారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ



కార్యాలయాల్లో 24 గంటలు వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేసులలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని తెలిపారు. జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, పేరు తప్పనిసరిగా పేర్కొనాలని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం ఉన్నందున ఎవరూ నిర్వహించరాదని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బట్టుపల్లి అనురాధ, బంటు రామచంద్రయ్య, ఎండి.మజార్, కే.వెంకటేష్, బి.రవీందర్, కే.కృష్ణ, బలరాం, సిహెచ్.మహేందర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

**నేటి నుండి ఏప్రియల్ 2 వరకు పరీక్షలు**

**మండల విద్యాధికారి ఛత్రునాయక్**



**నేరేడుచర్లటౌన్ మార్చి 17 ప్రభాతవార్త :** నేటి నుండి ఏప్రియల్ 2వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి చత్రునాయక్ తెలిపారు. నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని 19 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 639 మంది విద్యార్ధులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పట్టణంలో మూడు పరీక్ష కేం ద్రాలను ఏర్పాటు చేయగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 230, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 189, ప్రగతి విద్యాలయంలో 220 మంది విద్యార్ధులుపరీక్షలు రాయనున్నారు. ఉదయం 9.30గం.నుండి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్ష సమయం కాగా 5 నిమిషాలు ఆలస్యంగా హాజరైనప్పటికీ అనుమతిస్తామన్నారు. పరీక్షల నిర్వహణకు ముగ్గురు ఛీఫ్ సూపరిండెంట్‌లను, ముగ్గురు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, ముగ్గురు సహాయకులతోపాటు 39 మంది ఇన్విజిలేట్లను నియ మించినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సిట్టింగ్ స్క్వాడ్ టీం, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ చేస్తారని, పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల వరకు 144 సెక్షన్‌అమల్లో ఉంటుందని, ప్రతి కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని నియామకం చేసినట్లు పరీక్ష నిర్వహణ సమయంలో పట్టణంలోని జిరాక్స్ సెంటర్లన్నీ మూసివేయాలి స ందిగా ఆదేశాలిచ్చినట్లు వివరించారు.

# నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు



**-ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు**

**-జిల్లాలో పరీక్షలు రాయనున్న 12,133 మంది విద్యార్థులు**

**నడిగూడెం, మార్చి17,ప్రభాతవార్త :** నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 02 వరకు పరీక్షలు జరుగుతాయి. రోజుకు ఒక పేపర్ చొప్పున ఏడు రోజులు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 67 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు 12,133 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు, ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లు, ఇన్విజిలేటర్‌ల నియామకం పూర్తి అయ్యిందని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. విద్యార్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీరు, విద్యుత్, వైద్య సౌకర్యం కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుంది. మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నారు. విద్యార్థులు 9.35 నిమిషాల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాలలోకి అనుమతి ఉంటుంది. ఆ తరువాత వచ్చిన విద్యార్థులను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించరు. ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్‌లను నియమించారు. 4 సిట్టింగ్ బృందాలు, నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, నలుగురు రూట్ ఆఫీసర్‌లను నియమించారు. ఎప్పటికప్పుడు పరీక్షలను పర్యవేక్షించేందుకు మాస్ కాపియింగ్ జరగకుండా ఉండేందుకు ఈ బృందాలు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షిస్తాయి. గంట ముందే విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లోకి చేరుకోవాలి. ఉదయం 8.30 గంటలకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఇప్పటికే హాల్ టిక్కెట్లను విద్యార్థులకు అందజేశారు. పరీక్షలకు సిద్ధం చేశారు. హాల్ టిక్కెట్లు తీసుకోని వారు ఎస్ఎస్‌సీ వెబ్‌సైట్ నుంచి డైన్‌లోడ్ చేసుకోవచ్చు. భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, పరీక్షలను వేరువేరుగా నిర్వహిస్తారు. పరీక్షలను పటిష్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యశాఖాధికారి అశోక్ తెలిపారు.

# పశుగ్రాసంకోసం వెతుకులాట

**కొండెక్కిన వరి గడ్డి ధరలు.. ఇబ్బందులు పడుతున్న పశు పోషకులు**



**చండూరు రూరల్,17మార్చి ప్రభాతవార్త:** వేసవి ప్రారంభంలోనే పశువులకు గ్రాసం దొరకక అల్లాడుతున్నాయి.గ్రాసం దొరకక వరి గడ్డి ధరలు కొండెక్కాయి. దీంతో పశుపోషణ భారమై పోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చండూరు మండలంలో పలు గ్రామాలలో యాసంగి వరి నాట్లు వేశారు కానీ నీళ్ల లేక బోర్లు నీరు రాక వరి పొలాలు ఎండిపోవడంతో గ్రామాలోని రైతులకు వరి కొరత ఏర్పడింది. దీంతో ఇతర మండలాలలోని గ్రామాలకు వెళ్లి రైతులు పశుగ్రాసం కోసం తిరుగుతూ పాత గడ్డి ఐనా సరే కొనుగోలు చేసి తీసుకెళుతున్నారు.ఈ నేపథ్యంలో ఇతర ప్రాంతాలకు చెందిన కొందరు ట్రాక్టర్‌లలో వరిగడ్డిని చండూరు మండలంలోని గ్రామాలకు తీసకువచ్చి ట్రాక్టర్ వరి గడ్డి రూ.13 వేలనుండి 15 వేల వరకు ధరలు నిర్ణయించడంతో రైతులు కొనుగోలు చేయలేక గగ్గోలు పెడుతున్నారు.అధిక అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి వేసిన వరి పంట నీళ్లలేక ఎండిపోయి, పంట చేతికి రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇలా అధిక ధరలకు పశుగ్రాసం కొనలేక ఎం చేయాలో తెలియక అయోమయంలో పడిపోయారు.ఆదుకోవాల్సిన అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చేసేదిలేక వ్యాపారులు చెప్పిన ధరలకే గ్రాసాన్ని కొననుగోలు చేయాల్సి వస్తుందని రైతులు,పశుపోషకులు వాపోతున్నారు. వరిగడ్డి అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నా నియంత్రించడంలో అధికారుల విఫలం అవుతూ ఉన్నారనే విమర్శలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పాలకులు పట్టికొని అధిక ధరలను నియంత్రించడంతోపాటు సబ్సీడీపై పశుగ్రాసాన్ని అందజేయాలని కోరుతున్నారు.

# ఎండిపోతున్న వరి పొలాలు



**చిలుకూరు, మార్చి17, ప్రభాతవార్త :** గతంలో వలస బాట పట్టిన ప్రజలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పంటల బాట పట్టారు. యేటా రెండు పంటలు పండించి ఆర్థికంగా కొంత నిలదొక్కుకుందామని ఆశించిన అన్నదాతకు రెండు కారులు నీళ్ళు రాకపోవడంతో ఆవేదన మిగిల్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కాలువలలో నీలు బంద్ అయ్యి వేసుకున్న పంటలు అన్ని ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి కరెంటు రాక రైతులు అదోగతి పడుతున్నామని పొలం తడి పెట్టేందుకు నానా తంటాలు పడాల్సి వస్తుందని అన్నారు. కండ్ల ముందే ఎండిన పంటలను చూడలేక కన్నీళ్ళు పెడుతూ తల్లడిల్లి పోతున్నారు. పొట్ట దశలోకి వచ్చిన పచ్చని పంట పొలాలను కొంతమంది పశువుల మేతకు కూడా వదిలేస్తున్నారు. సుమారుగా సగం మంది రైతులు కాలువ నీళ్ళపైనే ఆధారపడి వరి నాట్లు వేశామని, కానీ ఇప్పుడేమో నీళ్ళు రాక వరి ఎండిపోతుందని ఆవేదన చెందుతున్నారు.

## మళ్ళీ మొదలైన కష్టాలు

ఎప్పటి లాగానే కాలువ నీళ్ళు వస్తాయని ఆశపడ్డ రైతులు వరి సాగు చేశారు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లు కూడా ఆగి ఆగి నీళ్ళు పోస్తున్నాయి. ఆగి ఆగి నీళ్ళు పోయడంతో వరి పంటలు ఎండిపోతున్నాయని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి పంటలు వేసిన రైతులకు నష్టం వాటిల్లుతుంది.

## రైతాంగాన్ని ఆదుకోవాలి



కాలువ ద్వారా నీళ్ళు విడుదల చేయకుండా ముందే నిలుపుదల చేయడంతో వేసుకున్న పంటలన్ని ఎక్కడికక్కడ ఎండిపోతున్నాయని, ఎండిపోతున్న పంట చేన్‌లను చూస్తే ఎవరికైనా గుండె తరుక్కుపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లుగా పంటలు పండించిన రైతులు ప్రస్తుతం కన్నీరు, మున్నీరు అవుతున్నారు. పెట్టుబడి లేక అప్పుల పాలు అవుతున్న రైతులకు నష్టపరిహారం అందించి ఎండిపోయిన వరి పంటలకు ఎకరాకు రూ.20వేల చొప్పున చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య డిమాండ్ చేశారు.

# జగన్మోహిని అలంకారంలో దర్శనమిచ్చిన యాదగిరీషుడు













### ఆకట్టుకున్న అశ్వవాహన సేవ, ఎదుర్కోలు ఉత్సవం

### నేడు శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహా స్వామి వారి కళ్యాణా మహోత్సవం

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వెలసిన స్వయంభు శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 11వ తేదీ నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. కాగా ఆదివారం శ్రీస్వామి వారు జగన్మోహిని అలంకారంఈ భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా శ్రీస్వామి వారికి అశ్వవాహన సేవ, ఎదుర్కోలు మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవాలను ఆలయ ప్రధానార్చకులు, ,ఉపప్రధానార్చకులు, అర్చకబృందం, వేదపండితులు, పారాయణీకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కళాకారులు ప్రదర్శనించిన నృత్యాలు, గీతాలపనలు భక్తులకు మంత్రముగ్ధులను చేశాయి. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారిని అశ్వవాహన సేవలో అలంకరించి తిరుమాఢ సేవ నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త ఈ.నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఎ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి తిరుమల తిరుపతి దేవస్థానం ఉప కార్యనిర్వహణాధికారి లోకనాథం, మతపర సిబ్బంది, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.నేడు శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి కళ్యణా మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది.

### స్వామి వారికి పట్టు వస్త్రాముల బహూకరణ

యాదగిరీషుని వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున మేల్చట్ పట్టువస్త్రాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఉప కార్యనిర్వహణాధికారి లోకనాథం, పర్యవేక్షకులు సురేష్, మురళి, అర్చకులు స్వాములు సమర్పించారు. వీరికి యాదగిరిగుట్ట దేవస్థాన అర్చకులు, అధికారులు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### ఉచిత వైద్యశిభిరం ప్రారంభం

శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీస్వామివారికి అధికంగా భక్తులు దర్శించుకునేందుకు వస్తున్న నేపథ్యంలో ఎండ తీవ్రత వలన ఎండ దెబ్బకు గురికాకుండా ఆదివారం గుట్టపై, పలు చోట్ల దాతలు ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. శ్రీసాయి సంజీవని కొత్తపేట హైద్రాబాద్ డా.అంజయ్య, ఎంఎస్, స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కొండపైన ప్రధాన కార్యాలయం వద్ద, కొండ కింద కొత్త బస్టాండ్, కళ్యాణకట్ట వద్ద ఉచిత వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిభిరాన్ని ఈ నెల 18,19 తేదీలలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సూర్యాపేట వార్త

# ప్రాణాలు పోతున్నా పట్టింపు లేకపాయే

-భగీరథ నీళ్ళకోసం రోడ్డును ధ్వంసం చేసిన కాంట్రాక్టర్

-మరమ్మత్తులు మరవడంతో నిత్య ప్రమాదాలు

-కొట్టోచ్చినట్లు కనబడుత్ను అధికారుల నిర్లక్ష్యం





**మునుగోడు, మార్చి 17, ప్రభాతవార్త:** అధికారుల సర్యవేక్షణ లోపం వల్లనో, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లనో నిత్యం మండల పరిధిలోని ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న పట్టింపు లేకుండా పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే తరహాలో చికటిమామిడి గ్రామం మొదలు మరియు చివరిలో గత కొద్దిరోజుల క్రితం మిషన్ భగీరధ నీళ్ళ పైపులైన్ కోసం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా ఆర్ అండ్ బి రోడ్డును ధ్వంసం చేసి రోఉడ్డ మధ్య భాగంలో మిషన్ భగీరధ పైపులైన్ వేశారు. నెలలు గడుస్తున్న ధ్వంసం చేసిన ఆర్ అండ్ బి రోడ్డును మరమ్మత్తులు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలకు దారి తీసింది. నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన దొటి అంజయ్య తమ ఫ్యామిలీతో ఆదివారం మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో పెండ్లి వేడుకలకు హాజరై తిరుగు ప్రమాణంలో రోడ్డు ప్రమాదానకిఇ గురయ్యారు. ఇప్పటి వరకు నలుగురు ఇదే స్థలంలో ప్రమాదం జరిగి కాళ్ళు చేతులు విరిగిపోయాయని అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుందని వాహనదారులు, గ్రామస్తులు అదికారులపై మండిపడుతున్నారు. ప్రమాదాలు జరిగే ప్రదేశంలో కనీసం హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో చీకట్లో ప్రయాణం చేయాలంటే వాహనదారులు భయబ్రాంతులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. మిషన్ భగీరధ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పెరిక కుల కార్పోరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

అంగిరేకుల నాగభూషణం




**చింతపల్లి,17మార్చి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పెరిక కుల కార్పోరేషన్, రాష్ట్ర వికలాంగులు విభాగం కార్పోరేషన్ చైర్మన్‌గా పెరిక కుల ముత్తినేని వీరయ్యని నియమించినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రివర్గానికి,జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఉత్తంకుమార్‌రెడ్డి, కుందూరు జానారెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌లకు చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పెరిక సంఘం ఉపాధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం ఆదివారం ఒక ప్రకటనలో వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఎన్నో దశాబ్దాల కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రత్యేక పెరిక కుల కార్పోరేషన్ ఏర్పాటను హర్షిస్తున్నామని,భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను పెరిక కల అభివృద్ధికి ప్రవేశపెట్టాలని కోరుతూ ఈ ప్రకటనలో ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.రాబోయే ఎంపి ఎలక్షన్‌లలో రాష్ట్రంలో ఉన్న తమ కుల స్వసంగీయులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రతి ఎంపి కాన్స్టెన్సీలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి రుణం తీర్చుకుంటామని తెలిపారు. వారి వెంట పెరిక కుల జిల్లా అధ్యక్షులు అంగిరేకుల గోవర్ధన్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు అంగిరేకుల పాండు ఉన్నారు.

# డెడ్ స్టోరేజ్ని దాటిన నాగార్జునసాగర్ జలాశయం



**నాగార్జునసాగర్, మార్చి 17, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ జలాశయం రోజురోజుకు డెడ్ స్టోరేజీ దాటి దిగువకు వెళ్తుంది. ఈ ఏడాది ఎగువ ఉన్న జలాశయాల నుండి సాగర్ జలాశయానికి నీటి రాక లేకపోవడంతో ఇటు సాగు త్రాగునీటి ఇబ్బందికరంగా మారింది. ఈ సారి పంటలు వేసి రైతులు నీటి ఎద్దడి రావడంతో వేసిన పంటలను పశువులకు మేత కొరకు వదిలేశారు. దాంతో సాగర ఆయకట్టుపై ఆధారపడి రైతులందరూ పూర్తిగా నష్టపోయినారు. కనీస నీటి మట్టం 590 అడుగులకు 520 అడుగులు ఉండాలి. ప్రస్తుతం 513 అడుగులుగా ఉన్నది. ఆంధ్ర తెలంగాణ జీవనది ఆయన కృష్ణమ్మ నేడు వెల వెల పోతుంది. దీనికి ఆంధ్ర తెలంగాణ ప్రభుత్వాలు వైఖరి కూడా మరొక కారణం ఎవరి అవసరాలను వారి దృష్టిలో పెట్టుకొని నీటిని సమయ పాలన లేకుండా అడ్డు అదుపు లేకుండా ఒకరి మీద ఒకరు మీరు ఎక్కువ నీరు వాడుకున్నారు. మేము తక్కువ నీరు వాడుకున్నాము అని అధికారులు మాటలు చెప్పుకుంటూ కృష్ణా రివర్ బోర్డుకు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ రాష్ట్ర అధికారులు పర్యవేక్షణ లోపంతో జరగాల్సిన నీటి వాటాల తగాదాలతో జలాశయంలోని నీటిని తాగునీటి కొరకని ఆంధ్రవారు తరలించుకొని వెళ్ళారు. ఇకనైనా ఉన్న నీటిని సవ్యంగా వినియోగించుకుంటే ఈ సంవత్సరం గట్టెక్కినట్టేఅని డ్యాం అధికారులు అభిప్రాయపడుతున్నారు. నాగార్జునసాగర్ నీటిమట్టం ఆదివారం నాటికి 590 అడుగుల గాను 513.80 అడుగుగా ఉన్నది.



# రైతులను ఇబ్బందిపెడితే ఊరుకోం ఎమ్మెల్యే బిఎల్అర్

<u>*మిర్యాలగూడ, మార్చి 17 ప్రభాతవార్త*</u>

ధాన్యం విక్రయాల్లో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే ఊరుకొనేది లేదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) హెచ్చరించారు. అదివారం పలు రైస్‌మిల్లుల వద్ద ధాన్యం కొనుగోలును ఎమ్మెల్యే బిఎల్అర్ ద్విచక్రవాహనంపై తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైస్‌మిల్లర్లు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విషయం తనకు దృష్టికి వచ్చిందన్నారు. ధాన్యం ధరల్లో సైతం తేడా చూపుతున్నారని, ఇది సరికాదన్నారు. తక్షణమే రైతులందరికి మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయాలని, అదే విధంగా ధాన్యం దిగుమతులు వేగవంతం చేసి రైతులు ఇబ్బందులుపడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతుల నుండి తేమ, తాలు,తరుగు, పచ్చగింజ పేరుతో రైతులను ఇబ్బందులు గురి చేయవద్దని మిల్లర్లను నేరుగా



అదేశించారు. అయన వెంట బెజ్జం సాయి,బిఎల్అర్ బ్రదర్స్, కాంగ్రెస్ నాయకులున్నారు.

## ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం చేసిన దొంగరి గోపి

<u>*పెన్‌పహాడ్,17మార్చి,ప్రభాతవార్త:*</u>

ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ గ్రామానికి చెందిన ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక సహాయం చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి గోపి. ఆదివారం లింగాల గ్రామానికి చెందిన మామిడి భిక్షం,తిరుపతమ్మ కుమార్తె గౌతమి వివాహానికి ముఖ్య అతిథిగా హాజరైన గోపి నూతన దంపతులు గౌతమి,సునీల్‌లను ఆశీర్వదించి తాను గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ఇచ్చిన విదంగా గ్రామ ఆడబిడ్డగా గౌతమికి 10వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రతి ఆడబిడ్డ వివాహానికి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నానని, గ్రామంలో ప్రతి ఒక్కరి కష్ట నష్టాలలో ఖచ్చితంగా



తోడుంటానని తెలిపారు.ఇప్పటివరకు గ్రామంలోని కొంతమందికి తన వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందజేశానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మార్కెట్ కమిటి మాజి చైర్మన్ తూముల భుజంగరావు,జనార్ధన్,పిన్నని సందీప్,గౌతమి,జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య

<u>*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 17 ప్రభాతవార్త*</u>

పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండలపరిధిలోని లింగగిరి గ్రామంలో చోటు చేసుకుంటుంది. ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం లింగగిరి గ్రామానికి చెందిన పంగ సైదులుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సైదులు చిన్న కుమారుడు భార్య 2020సంవత్సరంలో చనిపోయారు. అప్పటి నుండి సైదులు మద్యానికి బానిసై తాగినప్పుడల్లా తన భార్య, కుమారుడిని గుర్తు చేసుకుంటూ బాధపడేవాడని, ఆదివారం ఉదయం 7గం.లసమయంలో బాగా మద్యంతాగి గ్రామ శివారులోగల మామిడితోటలోకి వెళ్లి పురుగుల మందు తాగి పడిపోయాడు. గమనించిన గ్రామస్థులు సైదులు బంధవుల వెంటనే సైదులును



హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే సైదులు మరణించాడని తెలిపారు. పెద్ద కువ వారుడు పంగ మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

<u>*మఠంపల్లి మార్చి 17 ప్రభాతవార్త*</u>

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనర సింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మిన ర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

<u>*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 17 ప్రభాతవార్త*</u>

హుజూర్‌నగర్ పట్టణంలోని తిలక్‌నగర్‌లో 14వ వార్డులోని 229 బూత్‌కు చెందిన కులకలపల్లి సుధాకర్ కొన్నిరోజుల క్రితం ప్రమాదవశాత్తు కిందపడి కాలు ఎముకవిరగడంతో వైద్యం కోసం వేలరూపాయలు ఖర్చుచేసి ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలిసి కాంగ్రెస్‌పార్టీ బూత్ అధ్యక్షులు కోలపూడి యోహాన్ రూ.2వేలు నగదు, నిత్యావసర వస్తువులు ఆదివారం బాధితునికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కోలపూడి యోహాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న సుధాకర్ ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



సహాయంతో సుధాకర్ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అం దేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు, మామిడి అశోక్, కాంతయ్య, ప్రవీణ్, అబ్రహా ం, ప్రేమ్‌చంద్, సైదు లు, నిఖిల్, బాబు, విక్రమ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కొరకు కృషి చేయాలి

<u>*గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త*</u>

త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాం గ్రెస్ గెలుపు కొరకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డిలు కోరారు. గూడూరులో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ ఎంపి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా పార్టీ బూత్ కమిటీలు, ప్రజాప్రతినిధలు, మాజీ ప్రజాప్రతినిధులు పని చేయాలన్నారు అమరేందర్‌రెడ్డి, యాకుబ్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

<u>*మిర్యాలగూడ, మార్చి 17 ప్రభాతవార్త*</u>



మిర్యాలగూడ పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థుల అధ్వర్యంలో మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో చేపట్టిన శిబిరం మూడు రోజులుగా కొనసాగుతుంది. అదివారం గ్రామంలో శ్రమదానం చేసిన వాలంటీర్లు వీధుల వెంట ఉన్న కంపచెట్లు చెత్తతో పాటు పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలు తొలగించారు. ఎంజీయూనివర్సిటీ అధికారులు హరికిషన్‌రావు మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రతపై ప్రజలను చైతన్యపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రామ్ అఫీసర్ నర్సింగ్ కోటయ్య, ఎన్ఎస్ఎస్‌వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు సమర్పణ

<u>*గోగువారిగూడెం(మిర్యాలగూడ),మార్చి 17 ప్రభాతవార్త*</u>



మిర్యాలగూడ మండలంలోని గోగువారిగూడెం గ్రామంలో అదివారం గ్రామస్తులు ముత్యాలమ్మ బోనాలు సమర్పించారు. గత నెల 26న నూతనంగా ముత్యాలమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట పూజలలో భాగంగా అదివారం గ్రామస్తులు బోనాల మొక్కలు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం గ్రామస్తులంతా బోనాలు తెచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. యాదవులు బేరి చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ భారీగా ర్యాలీతో తరలివెళ్లారు.

## వాసవి క్లబ్ చొరవతో నేత్రదానం

<u>*నేరేడుచర్లటౌన్ మార్చి 17 ప్రభాతవార్త*</u>



మృతి చెందిన వ్యక్తి నుండి నేత్రదానం చేసేందుకు నేరేడుచర్ల వాసవీ వనితా క్లబ్‌లు చొరవచూపాయి. నేరేడుచర్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి గరిణె పాండు రంగయ్య ఆదివారం తెల్లవారుజామున ఉదయం 5గం.లకు బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా స్వర్గస్థులయ్యారు. నేరేడుచర్ల వాసవీవనితా క్లబ్ సభ్యులు భౌతిక కాయా న్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి ధర్మపత్ని ధనలక్ష్మి కుమారులు గరిణె వాసు, సతీష్, కుమార్తెలు, అల్లుళ్లను నేత్రనిధికి నేత్రాలను దానం చేయాలని కోరగా అంగీకరించారు. మిర్యాలగూడకు చెందిన డైమండ్ నే త్రాలయ వైద్యబృందం నేత్రాలను సేకరించారు. నేత్రదానానికి సహకరించిన పాండురంగయ్య కుటుంబ సభ్యులను ఆర్యవైశ్య సంఘం, వాసవి వనితాక్లబ్‌లు హర్షం వ్యక్తం చేసి పాండురంగయ్య కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అధికారులు

పెన్‌పహాడ్,17మార్చి,(ప్రభాతవార్త):



మండలంలో నేటి నుండి వచ్చే నెల 2 వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగనున్నాయి. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.అందులో జెడ్పీహెచ్ఎస్ పెన్‌పహాడ్ పరీక్షా కేంద్రంలో 230మంది,ఎంపిపిఎస్ పెన్‌పహాడ్ పరీక్షా కేంద్రంలో 95 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.రెండు పరీక్ష కేంద్రాల్లో కలిపి మొత్తంగా 325 మంది పరీక్షలు రాస్తున్నట్లు, ఈ పరీక్షలు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించబడుతుందని ఎంఈఓ నకిరికంటి రవి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా గంట ముందుగానే ఉదయం 8:30లోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు.ఈ రెండు పరీక్షా కేంద్రాలలో 17మంది ఇన్విజిలేటర్లు,ఇద్దరు చీఫ్‌సూపరిండెంట్‌లు,ఇద్దరు డిపార్ట్‌మెంట్‌ల అధికారులు,ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్‌లు పరీక్ష విధుల కోసం కేటాయించబడినట్లు తెలిపారు.ఈ పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు,సరిపడా బెంచీలు,మంచినీటి సౌకర్యం,వి ద్యుత్,టాయిలెట్స్ సౌకర్యం కల్పించడం జరిగిందని,పరీక్షా కేంద్రాలను గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో పరిశుభ్రం చేయించినట్లు తెలిపారు.నేటి నుండి ప్రారంభం అయ్యే ఈ పబ్లిక్ పరీక్షలకు రెండు పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ మండడి మహేందర్‌రెడ్డి,ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు,ఏపివో రవిలు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని,జీరాక్స్ సెంటర్‌లను మూసివేయాలని,ఈ రెండు సెంటర్‌లలో మెడికల్ ఆఫీసర్ సహకారంతో మెడికల్ సిబ్బంది ,అత్యవసర మందులు ఏర్పాటు చేయాలని తెలిపారు.

## ఎన్నికల కోడ్ అమలు చేసిన అధికారులు

పెన్‌పహాడ్,17మార్చి,(ప్రభాతవార్త):



మే 13న జరుగనున్న పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికోడ్‌ను మండల తహసీల్దార్ మండడి మహేందర్‌రెడ్డి , ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు, ఏపివో రవిలు అమలు చేసేందుకు ఆదివారం చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీలకు చెందిన దిమ్మెలకు ముసుగులతో కప్పివేయడం, ఫ్లెక్సీలను తొలగించడం లాంటివి గ్రామ పంచాయతీ సిబ్బందితో చేయించారు.అదేవిధంగా సిసి కెమెరాల పని తీరును పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను ఎవరూ ఉల్లంఘించవద్దని, ఎన్నికలు పూర్తయ్యేవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ,సిబ్బంది శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి

### తహసీల్దార్ శ్రీనివాస్‌రావు

నూతనకల్,17మార్చి,(ప్రభాతవార్త):



ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రావు,ఎంపిడివో సునీతలు అన్నారు.ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల రాజకీయ నాయకుల ఫోటోలను,వాల్ పోస్టర్లను తొలగించడం జరిగిందని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాలలో ఎలాంటి రాజకీయ పోస్టర్లుగాని,ఫ్లెక్సీలుగాని ఏర్పాటు చేయవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి నిధులతో 400 వీధిలైట్ల ఏర్పాటు

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండల కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధుల సహకారంతో 40 వీధిలైట్లను ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రానికి అడగగానే వీధిలైట్లను మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కోట విజయ్, ఆంజనేయులు, కారోబార్ యదిరెడ్డి, కరెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజాపేటలో 390 మంది ఎస్ఎస్సి పరీక్షకు హాజరు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలలో నేటి నుండి జరగనున్న ఎస్ఎస్సి పరీక్షలకు 390 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. మొత్తం 13 ప్రభుత్వ, 2 ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు, మూడు పరీక్షా కేంద్రాలైన రఘునాథపురంలో 90 మంది, రాజాపేట బాలుర పాఠశాలలో 160 మంది, బాలికల పాఠశాలలో 140 మంది హాజరుకానున్నట్లు, ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, గంట ముందు పరీక్షా సెంటర్‌కు హాజరుకావాలని అధికారులు చెప్పారు. పరీక్ష సమయంలో సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు (ప్రభాతవార్త):



ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో కేసీఆర్ ఫంక్షన్ హాల్‌లో 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం చేసి షీల్డ్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో గంగరాజుల రామకృష్ణ రాజు, అబ్దుల్ కృష్ణ, రమేష్, విజయ్, రాజు, కాటమయ్య, పాషా, ఉమా, దయాకర్, రాణి, ఉమారాణి, స్రవంతి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గోసుల రాములు, ఉపాధ్యక్షులుగా పాముల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా లెంకల రాజు, తునికి కృష్ణ, కోశాధికారిగా ఏడుమూళ్ల మహేష్, పాముల రవి, ప్రచార కార్యదర్శులుగా సుక్క సుమన్, బూస శ్రవణ్, జంగిటి ప్రసాద్, సభ్యులుగా ఇంద్రపాల శ్రీను, పాముల రామచంద్రం, ఊర్ల భాస్కర్, జాలిగామ స్వామి, ఇంద్రపాల కృష్ణ, చింతపండు చంద్రమౌళి, పాముల రమేష్, పగిడిపల్లి రాజును ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన దామోదర్‌రెడ్డి

పెన్‌పహాడ్,17మార్చి,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు పెదపోలు వెంకటేశ్వర్లు కనకదుర్గ కుమారుడు ,యూత్ కాంగ్రెస్ నాయకుడు పెద్దపోలు సునీల్,గౌతమి వివాహ వేడుక మండల కేంద్రంలోని సత్యా గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించగా, మాజీ మంత్రి ,సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి,మార్కెట్ చైర్మెన్ కొప్పుల వేనారెడ్డి,మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశయ్య,దూపాడ్ గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు,దొంగరి జనార్ధన్,ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు పిన్నని సందీప్,దాచేపల్లి భరత్,తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

పెన్‌పహాడ్,17మార్చి,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని మాచారం గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వాహనాలు తనిఖీలలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా, అందిన విశ్వసనీయ సమాచారం మేరకు హుజూర్ నగర్‌కు చెందిన మారిపెల్లి ఉదయ్,బండి అశోక్ కుమార్,బెల్లంకొండ సైదులు,కోదాడకు చెందిన గంధం సాయికృష్ణ,జగ్గయ్యపేటకు మండలం షేర్ మహ్మద్‌పేటకు చెందిన మార్తి సురేంద్ర,అదే మండలానికి చెందిన కమ్మగంటి శివకృష్ణలు పేకాట ఆడుతుండగా పటుటుకుని వారి వద్దనుండి రూ.5,600 రికవరీ చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.

## 4వ వార్డులో సుభాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

ఆలేరు ప్రభాతవార్త:
ఆలేరు మున్సిపాలిటీ పలు వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఎగ్బల్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలోని మహాలక్ష్మి రైస్ మిల్ ఆయిల్ మిల్ నుండి శివాలయం వరకు ఉన్న మురికి కాల్వలను సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. ఈ మురికి కాలువలు శిధిలావస్థకు చేరినాయని పూడిక సరిగా తీయకపోవడం వలన కాలువలోని నీరు ఇళ్లలోకి వచ్చే పరిస్థితులు దాపురించాయని కాలనీవాసులు వలువురు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ పాలకవర్గం సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనందున జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడి ప్రజల సమస్యను పరిష్కరించాలని ఆయన డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు మోరిగాడి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జూకంటి పౌలు, తాళ్లపల్లి గణేష్, చింతల నాగరాజు, భోనగిరి గణేష్, మొగిలిపాక కృష్ణ, దండు నాగరాజు, బొడ్డు



కుమార్, బొడ్డు శివ, వినోద్, చింతల చింటూ, మొగిలిపాక నరసింహులు, విజయేందర్, నరసింహులు, ముక్క నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలం రేణికుంట గ్రామ రెవెన్యూ పరిధిలో సంకల్ప సిద్ది శ్రీ వెంకటేశ్వర స్వామివారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట కార్యక్రమాల సందర్భంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో రెండోరోజు ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని కొనసాగించారు. మూడు రోజులపాటు భక్తుల కోసం ఈ శిబిరం కొనసాగుతుందని వైద్యాధికారిని సుప్రియ తెలిపారు. ఆలయ ట్రస్ట్ ఈ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక గుడారం ఏర్పాటు చేశారు. వేసవి ఎండలు, డీహైడ్రేషన్ కాకుండా అవసరమయ్యే ఓఆర్ఎస్ ప్యాకెట్లు, భక్తులకు అవసరమయ్యే మందు గోళీలు, టానిక్‌లను అందజేస్తున్నారు. అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, ఏఎన్ఎం కవిత, మాధవి, ఆశ వర్కర్లు కృష్ణనీల, జయశ్రీ, మహేశ్వరి, లక్ష్మీప్రసన్న తదితరులు ఉన్నారు. క్యాంపు ఏర్పాటు చేయడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ శాఖ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతూ ట్రస్ట్ సభ్యులను అభినందించారు. వైద్య శిబిరం ఏర్పాట్లు పట్ల రాజాపేట మండలం జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## భక్తి శ్రద్ధలతో సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ధ్రువ మూర్తి ప్రతిష్ట మహోత్సవం

### -తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షలుచే అద్భుత కార్యక్రమం
### -శ్రీ స్వామివారి జయ జయ ధ్వానాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలో ఆలయ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం సంకల్ప సిద్ది శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చక స్వాములు వేణుగోపాల దీక్షలు, చెన్నైకి చెందిన డాక్టర్ ఎం.ముత్తు బట్టర్, తిరుపతి ప్రఖ్యాత ఆఆగమశాస్త్ర విశ్లేషకులు శ్రీనివాస దీక్షితులు, చిన్న తాతపూడి వాస్తవ్యులు భిక్కవోలు కేశవాచార్యులు, గౌతమ్ కృష్ణ, ఆలయ మార్గదర్శకులు సిద్దిపేట బ్రహ్మభట్ల శ్రీనాథ శర్మ సిద్ధాంతిల పర్యవేక్షణలు, వేద మంత్రోచ్చారణల మధ్య ఈ విశేష తంతు కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ జిల్లాలలోని వేలాది మంది భక్తజనులు శ్రీ స్వామివారి నామస్మరణతో జయ జయ ద్వారాలు చేయగా ద్రమ్మూర్తి ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా,





సాంప్రదాయ బద్ధంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో శోభయమానంగా జరిగింది. ఆలయ ట్రస్ట్ సభ్యులు కూర కళ్యాణి బద్రీనాథ్, కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, సూది రెడ్డి కళావతి నాగిరెడ్డి, గొట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి శ్రీనివాసరావు ఇతర భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం ఇతర విశేష పూజ కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేత

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:
ఎస్ఎఫ్ఐ పోచంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్‌లో మొదటి స్థానం, రెండవ స్థానాలు సాధించిన గౌతమి హై స్కూల్ విద్యార్థులకు హెడ్మాస్టర్ రావుల జంగయ్య బహుమతులు అందజేశారు. ఆకుల విశాల్ తేజ, ఆర్.మనోహర్ సాధించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గంగదేవి సాయినాథ్ మాట్లాడుతూ.. సోమవారం జరగబోయే 10వ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ ఎలాంటి భయాందోళన చెందొదని, పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకుని పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పరమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల కోడు అమలు

వలిగొండ ప్రభాతవార్త:
పార్లమెంటు ఎన్నికల కోడు అమలులోకి రావడంతో అధికారు కోడు అమలు పనుల్లో నిమగ్నమైయ్యారు. ఫ్లెక్సీలు గోడరాలు తొలగించడం, నాయకుల విగ్రహాలకు ముసుగులు, అభివృద్ధి పనుల శిలాఫలకాలకు స్టిక్కర్లు అతికించడం వంటి పనులకు ఆదివారం మండల కేంద్రంలో ప్రారంభించారు.






## ప్రభుత్వ విప్‌కు క్షీరాభిషేకం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రం గొలనుకొండ గ్రామానికి చెందిన గ్రామ లబ్ధిదారులకు పది ఎకరాల 30 గుంట భూమిలో 189 మంది ప్లాట్ల లబ్ధిదారుల పొజిషన్‌ను 27 సంవత్సరాల కల నెరవేర్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం స్థానిక ఇందిరమ్మ కాలనీలో భీమ గాని హరిబాబు ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజల పక్షపాతి అని, సీఎం రేవంత్ రెడ్డికి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు జీవితాంతం రుణపడి ఉంటామని, మా కాలనీలో ఇందిరమ్మ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కోసం కృషి చేయాలని కోరారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

ఆలేరు ప్రభాతవార్త:
నేటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి జంగిటి కృష్ణ తెలిపారు. ఆలేరు మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరులో 240 మంది విద్యార్థులు, జేఎంజే హై స్కూల్ ఆలేరులో 240 మంది విద్యార్థులు, శ్రీ రామకృష్ణ విద్యాలయం ఆలేరులో 192 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు గంట ముందే చేరుకోవాలని ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## భువనగిరిలో సైకో దాడి... కేసు నమోదు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మునీర్ అనే యువకుడు తప్పతాగి మద్యం మత్తులో ఆదివారం బ్లేడుతో దాడి చేశాడు. వివరాల్లోకి వెళితే సింగన్నగూడెంకు చెందిన ఇద్దరు విద్యార్థులు కూల్ డ్రింక్స్ నిమిత్తం హౌసింగ్ బోర్డ్‌లోని కిరాణా షాప్ వద్దకి వెళ్లారు. అదే సమయంలో అక్కడే ఉన్న సైకో మద్యం మత్తులో తూలుతూ బ్లేడుతో విద్యార్థులపై దాడి చేస్తుండగా అక్కడే ఉన్న కాలనీవాసులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మోటకొండూర్ ప్రభాతవార్త:
మోటకొండూర్ పదవ తరగతి వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం, పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెంట్ ఎర్ర లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరుగుతాయన్నట్లు తెలిపారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో పదో తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులు 227 మంది మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాయనున్నట్లు ఆమె తెలిపారు.

# టెన్త్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## ఎంఈవో భూక్య సైదానాయక్

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 17 ప్రభాతవార్త

సోమవారం నుంచి ప్రారంభం కానున్న టెన్త్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని హుజూర్‌నగర్ ఎంఈవో భూక్య సైదానాయక్ తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వివిఎం హైస్కూల్, క్రిష్టవేణి హైస్కూల్‌లలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈ మూడు పరీక్ష కేంద్రాలలో 660 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. 30మంది ఇన్విజిలేటర్లను మూడు పరీక్ష కేంద్రాలకు కేటాయించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలోకి ఇన్విజిలేటర్లతో సహా ఎవరికీ సెల్‌ఫోన్ అనుమతి లేదని అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం పరీక్ష కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, వేసవి దృష్ట్యా వైద్యసిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని 10వ తరగతి పరీక్ష ప్రారంభమైన సమయం నుంచి ముగిసే వరకు పట్టణంలోని జిరాక్స్ సెంటర్‌లన్నీ మూసివేయబడి ఉంటాయని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళనలకు గురికాకుండా అహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు హాల్ టికెట్లు నిరాకరించినట్లయితే విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరుకావచ్చని తెలిపారు.






# వైభవంగా సూర్య సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు మార్చి 17 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యసహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండా రెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండా రెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టాలి

నేరేడుచర్లటౌన్ మార్చి 17 ప్రభాతవార్త

రైతుల వద్ద మిల్లర్ల దోపిడీని ప్రభుత్వం అరికట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరుగాలం పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలేక రైతులు ఇబ్బంది పడుతున్నారని తీరా పంట చేతికి వచ్చేసరికి మిల్లర్లు సరైన గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. మిల్లర్లు సిండికేట్ అయి పూటకో ధర నిర్ణయిస్తున్నారని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాల్‌కు రూ.300- రూ.400లు కోతపెట్టి రూ.2100నుండి రూ.2250లు మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారులు గిట్టుబాటు ధర కల్పించడంలో మిల్లర్లతో మాట్లాడి న్యాయం చేశారని అదే న్యాయం ఈరోజు చేయాల్సిన పరిస్తితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి,ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కొమ్మరాజు వెంకట్‌లు ఉన్నారు.



# గర్భిణీలు, బాలింతలు పోషక ఆహారం పట్ల శ్రద్ధ చూపాలి

మేళ్లచెరువు మార్చి 17 ప్రభాతవార్త

స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలలో ఆదివారం జరిగిన పోషణ అభియాన్, పోషణ పక్వాడ్ సదస్సుల్లో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ప్రతి నిత్యం పోషక ఆహారం తీసుకోవడంపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీలలో ఉచితంగా సరఫరా చేస్తున్న ఆహారముల గురించి, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ గురించి, ఆరోగ్య సేవల గురించి వివరించారు. ఈ సదస్సులలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాల బాలికలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల రహదారులకు మహర్దశ

## - రూ.6.50 కోట్లు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్

పాలకవీడు మార్చి 17 ప్రభాతవార్త

పాలకవీడు మండలంలోని పలు గిరిజన గ్రామాల రహదారుల నిర్మాణాలకు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.6.50 కోట్లుమంజూరు చేశారని పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్, జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్‌వి.సుబ్బారావులు తెలిపారు. ఆదివారం పాలకవీడు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బెట్టెతండా గ్రామం నుంచి శూన్యపాడు గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి రూ.3.5 కోట్లు, ముసిఒడ్డుసింగారం గ్రామం నుంచి రోళ్లవారిగూడెం వరకు రూ.1.80 కోట్లు, రాఘవాపురం గ్రామం నుంచి అలింగాపురం వరకు రూ.1 కోటి, బెట్టెతండా గ్రామం నుంచి మూసీనదికి వెళ్లే రహదారిలో కల్వర్టు నిర్మాణానికి రూ.10లక్షలు, ముసిఒడ్డుసింగారం గ్రామంనుంచి రోళ్లవారిగూడెం గ్రామానికి వెళ్లే రహదారిలో కల్వర్టు నిర్మాణానికి రూ.10లక్షలు కలుపుకొని మొత్తం రూ.6.5 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాలకవీడు మండలానికి తాజాగా మంజూరు చేసిన నిధులతో కలుపుకొని మొత్తం రూ.10కోట్లకు పైగా నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. నిర్మాణాలు పూర్తయితే పాలకవీడు మండలంలోని దాదాపు అన్ని రహదారులు అద్దాల్లా మెరవనున్నట్లు పేర్కొన్నారు. పాలకీడు మండల అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్,పాలకవీడు, శూన్యపాడ్ ఎంపిటిసిలు మీసాల ఉపేందర్, కవిత, నియమానాయక్, నాయకులు సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి సిటిస్కాన్ మంజూరుపట్ల హర్షం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 17 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి సిటిస్కాన్ యంత్రంను మంజూరు చేయడం పట్ల డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబూరావు ఆదివారం జరిగిన సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నోసార్లు వినతిపత్రాలు సమర్పించడం, ఆందోళన నిర్వహించడం చేసినా ఎవరు పట్టించుకోలేదని అన్నారు. హుజూర్‌నగర్ అభివృద్ధి ప్రదాత కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ అభివృద్ధే లక్ష్యంగా కోట్లాది రూపాయలతో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్నిఅభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌కు రూ.37 కోట్లతో ఐటిఐ కళాశాల మంజూరు చేయడం, నియోజకవర్గానికి మోడల్ రెసిడెన్షియల్ కళాశాల వంటి అభివృద్ధి పథకాలు వంద రోజుల్లోనే అమలు చేస్తున్న ఘనత ఉత్తమ్‌కుమార్‌రెడ్డిదే అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మామిడి అశోక్‌కుమార్, జడ సుధాకర్, మామిడి యాకోబ్, లచ్చిమళ్ల హరీష్, మామిడి బెంజిమన్, కోలపూడి ఇషాక్, గండమళ్ల వీరబాబు, సుధాకర్, కోలపూడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ముస్తఫా నియామకం


హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 17 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు షేక్ ముస్తాఫాను సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచనల మేరకు గాంధీభవన్‌లో స్టేట్ ప్రెసిడెంట్ తేళ్ల శ్రవణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్‌లు ఆదివారం నియామక పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ముస్తాఫా మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, సేవా కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం తీసుకొస్తానని తెలిపారు.



# ప్రాచీన కలలను, సాంస్కృతిక కార్యక్రమాలను ఆదరించి, ప్రోత్సహించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



ప్రాచీన కలలను, సాంస్కృతిక కార్యక్రమాలను ఆదరించి ప్రోత్సహించాలని కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు బాలు యాదవ్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న చిందు యక్షగానం, సాంస్కృతిక కార్యక్రమానికి రూ.5వేల విరాళాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాచీన కళలను సంస్కృతిక కార్యక్రమాలను నేటి కాలంలో ఆదరించక అంతరించిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీశైలం, సిల్వేరు దుర్గయ్య, కోట బిక్షపతి, బొడ్డు బాల నరసింహా, గడ్డమీది కిష్టయ్య, కోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# పురగిర క్షత్రియ కులస్తుల పాలాభిషేకం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం పురగిర క్షత్రియ పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ మీటింగ్‌లో ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యల ఫోటోలకు రాజాపేట పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి సత్యనారాయణ, రాజాపేట అధ్యక్షుడు సోమసాని రాజమల్లయ్య, మాజీ సర్పంచ్ అంకతి బాలయ్య, పెరిక సంఘం జనరల్ సెక్రెటరీ సురేష్, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, అంకతి రమేష్, నర్సిటి కనకయ్య, అంకతి వెంకటేశం, అంకతి శీను, దాచేపల్లి శీను, చింతం వేణు, నరసయ్య, నీలం రాజయ్య, గజ్జల రాజు పాల్గొన్నారు.

# అమనగల్లులో ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి క్రికెట్ క్రీడాపోటీలు



**వేములపల్లి ప్రభాతవార్త:**

వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతరను పురస్కరించుకొని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి క్రికెట్ క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి తెలిపారు. ఆదివారం మండలంలోని అమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతిరామలింగేశ్వరస్వామి జాతరను పురస్కరించుకొని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీల పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రికెట్ పోటీలలో పాల్గొనే ఆసక్తి కలిగిన క్రీడాకారులు, జట్లు ఈనెల 17, 18లోపు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి యాలికంటి లింగారావు జ్ఞాపకార్థం, మనువాళ్ళ అనీష్, అఖిల్, సహకారంతో రూ.20,116తో పాటు షీల్డ్, ద్వితీయ బహుమతి చిర్యాల కిరణ్ జ్యోతి మిర్యాలగూడ సహకారంతో రూ.15,116తోపాటు షిల్డ్, తృతీయ బహుమతి కోలా వెంకటయ్య జ్ఞాపకార్థం కుమారులు కోలా వీరస్వామి, లక్ష్మణ్ సహకారంతో రూ.12,116 తోపాటు షీల్డ్, చతుర్థ బహుమతి రామలింగ డయాగ్నస్టిక్స్ సెంటర్ అమనగల్లు సహకారంతో రూ.10,116తోపాటు షిల్డ్ అందజేయడం జరుగుతుందన్నారు. మార్చి 17,18లోపు నమోదుచేసుకున్న టీములకు మాత్రమే పాల్గొనే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. క్రీడాల నిర్వహణలో అంఫెర్ల దే తుది నిర్ణయమని, ఒకజట్టులో ఆడిన క్రీడాకారుడు మరో జట్టులో ఆడేందుకు అవకాశం లేదన్నారు. ఎవరి కిట్టును వారే తీసుకోనిరావాలని, ప్రతి మ్యాచ్‌కు రెండ్ టెన్నిస్ బాల్ మాత్రమే వాడాలన్నారు. 8498906071,9912390405,8106979031, వివరాలకు పైన పేర్కొన్న సెల్ ఫోన్ నెంబర్లును సంప్రదించాలన్నారు.

# రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**వేములపల్లి ప్రభాతవార్త:**

మిర్యాలగూడ నియోజకవర్గంలో రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్స్ నిర్లక్ష్యం వహించి రైతులను ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం మండలంలోని శెట్టిపాలెం గ్రామ సమీపంలోని రైస్ మిల్లులను బుల్లెట్ వాహనంపై సందర్శించి మిల్లుల ముందు బరులుగా వేచివున్న ధాన్యం ట్రాక్టర్లను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లును కలిసి ధాన్యం కొనుగోలు విషయంలో ఆలసత్వం రైతులను రోజుల తరబడి రోడ్లపై నిలబెట్టడం సరైనది కాదన్నారు. భూగర్భ జలాలు అడగంటి సాగుచేసిన పంటలు సగానికి సగం ఎండిపోయి పుట్టెడు బాధలో ఉన్న రైతులు



పండిన అరకొర ధాన్యానికి సరైన ధర నిర్ణయించి రైతులకు న్యాయం చేయాలని మిల్లర్లను కోరారు

# భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూర్ పురపాలిక పరిధిలోని కొండాపురంలోని భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు పారునంది లక్ష్మణ మూర్తి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం స్థానిక విశ్రాంత ఎంఈఓ మన్నే అంజయ్య తోడ్పాటుతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇండియాన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి, స్థానిక కౌన్సిలర్ డబ్బేటి విజయ రమేష్, కమటీ ప్రతినిధులు మీలా వెంకటేశం, బాలగని శ్రీను, బీసు రవి, మన్నె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు ఇళ్లలో చోరీకి పాల్పడిన దుండగులు

**అడ్డగూడూరు, ప్రభాతవార్త:**

అడ్డగూడూరు మండల కేంరదంలో శనివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు నాలుగు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. పట్టణ కేంద్రానికి ఎందిన తుప్పతి మల్లయ్య, తుప్పతి రవి, దాసరి యాదగిరి తమ ఇళ్లకు తాళం వేసి బంధువుల ఇళ్లకు వెళ్లారు. తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దుండగులు చోరీ చేశారు. తలుపులకు వేసిన తాళాలు పగలగొట్టి బీరువాల్లో దాచిన బంగారం, వెండి వస్తువులు, నగదును ఎత్తుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన తుప్పతి రవి ఇళ్లలోనూ చోరీకి ప్రయత్నించారు. కానీ అక్కడ ఏమి దొరకపోవడంతో వస్తువులను చిందర వందరగా పడేశారు. ఆదివారం ఉదయం సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కలిసిన మోత్కూరు కాంగ్రెస్ నాయకులు

**మోత్కూర్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నాగరిగారి ప్రితంని హైదరాబాద్‌లోని తన నివాసంలో మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ ఆర్గనేజింగ్ సెక్రటరీ ఎండీ ఆయాజ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు బండారు ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ జిల్లా నాయకులు ఎండి.జావిద్, మోత్కూరు మున్సిపాలిటీ మైనార్టీ అధ్యక్షులు బాబర్, కాంగ్రెస్ యూత్ నాయకులు గంధమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగడిని పరిశీలించిన మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మోత్కూర్ పురపాలక సంఘ పరిధిలో ఆదివారం ఏర్పాటు చేసిన అంగడిని మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ.. సంతకు వచ్చే పశువులకు నీటి కోసం నీటి తొట్టిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అంగడికి వచ్చే ప్రజల కోసం మంచినీటి సరఫరా కల్పించినట్లు తెలిపారు. మోత్కూర్ పట్టణ ప్రజలు, చుట్టుపక్కన పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## తుంగతుర్తి వార్త

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడుల పంపిణీ

**తుంగతుర్తి, మార్చి 17 ప్రభాతవార్త:**



పదవ తరగతి పరీక్షలు మంచి మార్కులు సాధించాని 2007-2008 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు అన్నారు. ఆదివారం పూర్వ విద్యార్థులు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి చదివి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్‌గా సుజాతక్క నియామకం పట్ల హర్షం

**తుంగతుర్తి, మార్చి 17 ప్రభాతవార్త:**



గడిచిన 40 సంవత్సరాలుగా ఆర్యవైశ్యుల బాధలు కష్టాలు తీర్చాలని ప్రత్యేకంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంతో మంది ఆర్యవైశ్యులు ఐకమత్యంతో పోరాటాల కృషి ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్యవైశ్యుల ప్రయోజనాల దృష్ట్యా ఎన్నికల్లో హామీ మేరకు నూతనంగా ఆర్యవైశ్య కార్పొరేషన ఏర్పాటు చేసి, కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కల్వ సుజాతక్కకు ప్రత్యేకంగా కార్పొరేషన్ నియామకం జరగడం మంచి శుభపరిణామం అన్నారు. ఆర్యవైశ్యుల అదృష్టంగా చెప్పవచ్చు అన్నారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, కార్పొరేషన్ చైర్మన్ సుజాతక్కకు అభినందన శుభాకాంక్షలు తెలుపుతున్న వారిలో తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి మాశక్తి వెంకన్న, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు ఓరుగంటి సత్యనారాయణ, బండారు దయాకర్, గౌరవ అధ్యక్షులు ఈగ లక్ష్మయ్య, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలవరపు సంతోష్, ఉపాధ్యాక్షులు తల్లాడ కేదారి, బండారు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన బోనాల నగేష్

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కులాల సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన నాగరిగారి ప్రీతంను ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మండల పరిధిలోని జానకీపురం గ్రామానికి చెందిన ఓయూ జేఏసీ అధికార ప్రతినిధి బోనాల నాగేష్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పూల బోకేను అందజేసి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరింత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బుర్ర శాంతి కుమార్, గడ్డం ప్రవీణ్, బోనాల మహేష్, బోనాల స్నేహిత్ పాల్గొన్నారు.

# జంపన్నవాగులో భక్తుడు మునిగి దుర్మరణం

**కొత్తూరు కాజ్వేపై చెక్‌డ్యాం నీళ్ళల్లో దుర్ఘటన**

**హైద్రాబాద్ అడ్వకేట్ కాలనీకు చెందిన వడ్డెర వ్యక్తిగా గుర్తింపు**

**తాడ్వాయి పోలీసు కానిస్టేబుళ్ళ సాహసం ఎంతో గొప్పది**

*మేడారం, ప్రభాతవార్త :*





మేడారం దైవదర్శనానికి వచ్చిన హైద్రాబాద్‌కు చెందిన భక్తుడు జంపన్నవాగులో మునిగి దుర్మరణం చెందాడు. హైద్రాబాద్‌లోని అడ్వకేట్ కాలనీకు చెందిన వడ్డెర కులస్తుడు దైవదర్శనానికి మేడారం వచ్చాడు. కొత్తూరు కాజ్వే సమీపంలోని చెట్ల కింద దిగారు. ఆడవాళ్ళు వంటవార్పు చేసే క్రమంలో జంపన్నవాగులో స్నానాలు చేసేందుకు రాపాని రాజు అనే వ్యక్తి చెక్‌డ్యాం వద్ద నీళ్ళల్లోకి దిగినట్లు తెలుస్తోంది. లోతు బాగా ఉండడంతో ఈత రాక మునిగి గల్లంతయ్యారు. ఆచూకీ లభించక కుటుంబసభ్యులు వెళ్ళిపోయారు. జాతర అనంతరం భక్తుల రద్దీ తగ్గింది. సమాచారం తెలుసుకున్న తాడ్వాయి పోలీసులు ఏఎస్సై చింత నారాయణ, ఇద్దరు కానిస్టేబుల్‌లు నీలకంఠేశ్వరన్, వెంకటేశ్వరరావు నీళ్ళల్లో మునిగి లోతున్నప్పటికి సాహసం చేశారు. ఇద్దరికి తోడుగా కన్నెపెల్లి గ్రామస్తుడు గొంది నర్సింగారావు, ముగ్గురు కలిసి నీళ్ళలో దిగి వెతకసాగారు. మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం ఆసుపత్రికి తరలించారు. హైద్రాబాద్ కాలనీలో రియలేస్టేట్ ఆఫీసులో ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్నాడని కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు. మృతునికి ఇంకా వివాహం కాలేదని తండ్రి హనుమంతు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

–ఇద్దరు కానిస్టేబుళ్ళ సాహసాన్ని అభినందించిన జిల్లా పోలీసు అధికారులు జంపన్నవాగులో భక్తుడు మృతిచెందగా ఇద్దరు కానిస్టేబుళ్ళ సాహసం చేసి కన్నెపెల్లి గ్రామస్తుడి సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసారు. జంపన్నవాగులో బాగా లోతు ఉన్నప్పటికి ప్రాణాపాయం అని తెలిసినప్పటికి మృతదేహాన్ని భుజాల మీదకు ఎత్తుకుని వాగులో ఈత ఈదుకుంటూ ఒడ్డుకు చేర్చారు. ఈ విషయం జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు తెలిసింది. కానిస్టేబుళ్ళ సాహసాన్ని కన్నెపెల్లి యువకుడు గొంది నర్సింగారావు కృషిని అభినందనీయమని అన్నారు. పోలీసులు ఎక్కడ సమస్య ఉన్నా అక్కడికి వెళ్ళి సమస్యలు పరిష్కరించడం, ప్రజలకు సేవలందించడం, సమాజంలో ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. తాడ్వాయి, పస్ర పోలీసులు చేస్తున్న సేవలు ఎంతగానో గొప్పగా ఉన్నాయని అన్నారు. ములుగు జిల్లాలోని పోలీసులను ఆదర్శంగా తీసుకుని సేవలందించాలని ప్రజల్లో పేరు తెచ్చుకోవడం మంచి విషయమని అన్నారు. అదేవిధంగా ఊరట్టం వాగులో భక్తుడు మృతిచెందితే ములుగు సీఎస్ఐ విభాగానికి సీఐ అనుముల శ్రీనివాస్, నలుగురు కానిస్టేబుల్ పూజారి రమేష్, సాంబయ్య, ఆర్మీ రమేష్, మరొక ఇద్దరు కానిస్టేబుల్‌లు వాగులో నుంచి మృతదేహాన్ని కావడికి కట్టి గుట్టరాళ్ళ మీద నుంచి కాలినడకన కావడి మోస్తూ ఊరట్టం చేరుకున్నారు. అక్కడ అంబులెన్స్ ద్వారా ములుగు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం సమాజంలో గొప్ప విషయం అని అన్నారు. అంత దూరం నుంచి కావడిలో మోసుకు రావడం అంటే సాహసం ఎవ్వరూ చేయలేరని, కానీ సేవలందించిన పోలీసు అధికారి, నలుగురు కానిస్టేబుళ్ళను జిల్లా శబరీష్ అభినందించారు. ఈ విషయం తెలసిన మంత్రి సీతక్క కూడాపోలీసుల సేవలను కొనియాడారు.

## భారతీయ ప్రతిభ రత్న పురస్కారం అందుకున్న ఎండోమెంటు అధికారిణి కవిత

*గార్ల, మార్చి17 ప్రభాతవార్త:*

వంశీ ఈవెంట్స్, మోర్ద్ ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో జిల్లా దేవాదాయ ధర్మదాయశాఖ అధికారిణి గార్ల వేటవేంకటేశ్వరస్వామి ఆలయ ఈఓ నందనం కవిత భారతీయ ప్రతిభ రత్న 2024 పురస్కారం అందుకున్నారు. ఆదివారం వంశీ ఈవెంట్స్, మోర్ద్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ప్రతియేటా నిర్వహించే అవార్డుల మహోత్సవంలో భాగంగా హైదరాబాద్‌లోనిర్వహించిన అవార్డుల మహోత్సవంలో భాగంగా సంస్థ డాక్టర్ శ్రీనివాస్, వంశీ, మాఅసోసియేషన్ సభ్యులు కాదంబారి కిరణ్‌కుమార్,లు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి వారి చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈసందర్బంగా ఎండోమెంట్ అధికారిణి నందనం కవిత మాట్లాడుతు సమాజంలో చేస్తున్న సామాజిక సేవాదృక్పదాన్ని దృష్టిలో పెట్టుకొని సమాజిక సేవను మరింతగా పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రోత్సహించేవిధంగా అవార్డులు అందించడం జరిగిందన్నారు. గత యేడాది డిసెంబర్‌లో జాతీ బంగారు నంది అవార్డుకు ఎంపికై అందుకోవడం జరిగిందన్నారు. సామాజిక సేవ చేయడానికి బాధ్యతను, అర్హతను పెంచడానికి గార్లమండలంలో శ్రీవేటవేంకటేశ్వర స్వామి కృపతోనే జరుగుత్దన్నారు. భారతీయ ప్రతిభ రత్న పురస్కారం 2024 ఇలా పలకడానికి చాల గర్వంగా ఉందన్నారు. ఈఅవార్డులతో నాలోమరింత బాధ్యతను పెంచుతుందని భవిష్యత్‌లో మరింత సేవాభాగ్యం చేసుకునేలా శ్రీవేటవేంకటేశ్వర స్వామి ఆయురారోగ్యంలు అందించాలని కోరారు.



అవార్డుకు అర్హత కల్పించిన ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈఅవార్డు అందుకోవడం పట్ల శ్రీవేటవేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాధ్యక్షులు బూడిద రాణి, ప్రధానకార్యదర్శి మాళోత్‌రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లంపరీక్షన్ నరేందర్, జట్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి బట్టు నాగరాజు, మాజీఎంపిపి, ఎంపటిసి మూడ్ శివాజీచౌహన్, అజ్మీర బన్సిలాల్, భూక్య బుజి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ప్రముఖులు భూక్య రాములు నాయక్, పుల్లఖండం రమేష్‌బాబు, పానుగంటి రాధాకృష్ణ, టిటిడి ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

*గార్ల, మార్చి17 ప్రభాతవార్త:*

ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలో ఆదివారం జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ సిబ్బందితో చంద్రగిరి క్రాస్‌రోడ్డులో పెట్రోలింగ్ చేస్తుండగా ఇసుక ట్రాక్టర్ తారాసపడటంతో ఆపి విచారించగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చంద్రగిరి సమీపంలోని చలివాగు నుండి ఇసుకను తోడి అక్రంగా రవాణా చేస్తున్నట్లు రుజువైందని తెలిపారు. ఇసుకట్రాక్టర్‌ను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం, సదరు వ్యక్తి రామారావుపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎక్కడైన ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పిడితే చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోబడుతాయని ఎస్సై హెచ్చరించారు.



## రైలునుంచి జారిపడి యువకుడు మృతి

*జనగామ రూరల్, మార్చి17 ప్రభాతవార్త :*

రైలునుంచి జారిపడి యువకుడు మృతిచెందిన సంఘటన జనగామ సమీపంలోని యశ్వంతాపూర్ వాగు వద్ద చోటు చేసుకుంది. రైల్వేపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఘన్‌పూర్ మండలం కర్కపల్లికి చెందిన అంబాల వంశీ (21) సికింద్రాబాద్ నుంచి కాజీపేట వైపునకు వెళ్లే రైలులో ప్రయాణిస్తుండగా జారి కిందపడి మృతిచెందాడు. ఈఘటనలో మృతదేహం గుర్తుపట్టనంతగా నుజ్జునుజ్జయ్యిందని, కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాహన దారులు ట్రాఫిక్ నియామలు పాటించాలి

### యస్ఐ సురేష్

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*

మండలంలోని బుట్టాయిగూడెం ప్రధాన రహదారి వద్ద స్థానిక యస్ ఐ సురేష్ అద్వర్యంలో పొలీస్ లు వాహన తనిఖిలు చేపట్టారు. వాహన దారుల ఆధార్‌కార్డు, వాహన రిజిస్ట్రేషన్, లైసన్స్ కార్డులను పరిశిలించారు. అనంతరం వాహన దారులతో మాట్లాడుతూ అటో, టాటామ్యాజిక్ , బోలెరా, ట్రాక్టర్ లాంటి వాహనల్లో ఎక్కువ మందిని ఎక్కించుకుంటే చట్టరీత్య చర్యలు తిసుకుంటామని అన్నారు. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్య స్థానాలకు చేర్చాలని అన్నారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే పొలీస్ లకు సమాచారం ఇవ్వలని అన్నారు. ఈ తనిఖిల్లో సివిల్, సిఆర్‌పిఎఫ్ కమోండోస్ పాల్గోన్నారు.

## 8 లీటర్ల గుడుంబా పట్టివేత ఒకరిపై కేసు నమోదు

*చిట్యాల, మార్చి 17, ప్రభాతవార్త*

మండలంలోని చల్లగరిగ గ్రామంలో నిషేధిత గుడుంబాను విక్రయిస్తున్న ఒదెల మొగిలి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దాఖాన్ తెలిపారు. మండలంలోని బావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన అజ్మీర శ్రీనివాస్ వద్ద తక్కువ ధరకు గుడుంబాను విక్రయించి చల్లగరిగా గ్రామంలో ఎక్కువ ధరకు విక్రయిస్తూంటాడని తెలిపారు. పెట్రోలింగ్ చేస్తూండగా సమాచారం మేరకు దాడులు జరిపి ఎనిమిది లీటర్ల గుడుంబాను పట్టుకొని మొగిలి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. దాడులో హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్స్ నవీన్, అస్లాం జానీ, సిబ్బంది పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శిగా రాజు

*చిన్నగూడూరు, మార్చి17, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ చిన్నగూడూరు మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా దాసరి రాజు నియమించినట్లు కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. ఈమేరకు ఆదివారం సంబందిత నియామక పత్రాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మండలంలో పార్టీ పటిష్టతకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. తనకు ఈ అవకాశం రావడానికి కృషిచేసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుండి వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉగ్గంపల్లి గ్రామపార్టీ అధ్యక్షుడు గండ్లె భద్రయ్య, ఉపాధ్యక్షుడు మేఘ్య, వెంకటయ్య, యాకన్న, దాసరి యాకన్న, జగన్, బాలు, లక్ష్మి, శ్రావణ్, అజయ్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# "హైకోర్టు ఆదేశాలకు" ఎన్నికల నోటీసులు అడ్డుకావు...రావు...!!

**ఎంపిపిపై అవిశ్వాస తీర్మానం హైకోర్టు ఆదేశాలు అడ్డుకుంటాయా, ఆగిపోతాయా..**

**మండలంలో చర్చనీయాంశంగా మారిన వైనం**

**మర్రిగూడ,17మార్చి,ప్రభాతవార్త:** ఈ నెల 30న మర్రిగూడ ఎంపిపి మెండు మోహన్‌రెడ్డిపై అవిశ్వాస నోటీసులను జారీ చేసిన హైకోర్టు ఆదేశాలు అడ్డుకుంటాయా, ఆగిపోతాయా.. అపోహలు మండలంలో రాజకీయ నాయకులు,అధికారులు,ప్రజల మద్య చర్చనీయాంశమైంది.పార్లమెంటు ఎన్నికలు దేశమంతటా జరుగనున్న నేపధ్యంలో ఈ నెల 16న ఎన్నికల నోటీసు జారీ చేయడింది.మండలంలో ఉన్న 11మంది ఎంపిటిసిలకు మద్య అవిశ్వాసంపై నువ్వా, నేనా అనే పట్టుదల బిగుస్తోంది. అయితే ఎన్నికల నోటీసులు ఈ అవిశ్వాసం నోటీసులను అడ్డుకుంటుందనే హైకోర్టు ఆదేశాలకు పూర్తి విరుద్ధమని న్యాయస్థానమే గతంలో తేల్చివేసింది.1977 సంవత్సరంలో ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీని రాజీనామా చేయాల్సిందిగా,అలహాబాద్ హైకోర్టు ఆదేశాల మేరకు నాటి దేశ ప్రధాని సైతం తలవంచక తప్పలేదు.కాగా మర్రిగూడ మండల పరిషత్‌లో 11మంది ఎంపిటిసి సభ్యులు ఉన్నారు. ఎంపిపి మెండు మోహన్‌రెడ్డిపై 2023 ఆగష్టు 5వ తేదీన తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి అవిశ్వాసం కోసం ప్రారంభించిన నాటినుండి 2023 జులై 28న మధ్యంతర ఉత్తర్వులు దేవరకొండ ఆర్డీవోనుండి జారీ చేయబడ్డాయి.దేవరకొండ డివిజన్‌నుండి మర్రిగూడను చండూరు డివిజన్‌కు




మార్చబడింది. 2024 సంవత్సరం ఈ నెల 12న అవిశ్వాస తీర్మానంకు సంబందించిన కేసు బెంచ్‌పైకి రావడంతో 2024 ఏప్రిల్ 2లో ఈ అవిశ్వాస ప్రక్రియ పూర్తి చేయాల్సిందిగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.దీంతో ఈ నెల 30న 11 మంది సభ్యులు హాజరై అవిశ్వాస తీర్మానం సమావేశంలో పాల్గొనేందుకు ఈ నెల 14న చండూరు డివిజన్ కార్యాలయం నుండి నోటీసులు జారీ చేయబడ్డాయి.హైకోర్టు జారీ చేసిన ఆదేశాలకు ,రానున్న పార్లమెంటు ఎన్నికల నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని ఉన్నతాధికారులు తేల్చి చెప్పారు.అందువల్ల మర్రిగూడ ఎంపిపి అవిశ్వాసంపై 11మంది ఎంపిటిసిలు ఎవరికివారే నేనే ఎంపిపినవుతా...! కాదు నేనే ఎంపిపిని అవుతా..!! అని ధీమాతో తమ బల ప్రయోగాలను నిరూపించుకునేందుకు సిద్ధం అవుతున్నారనేది విశ్వసనీయ సమాచారం.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

గుండాల/ భువనగిరి



**ప్రభాతవార్త :** పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లోకి వచ్చినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంత్ కే.జెండగే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని ఈనెల 18న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, అలాగే పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసే వరకు అనగా వచ్చే జూన్ 6వ తేదీ వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని, ప్రజలు దీనిని దృష్టిలో ఉంచుకోవాలని కలెక్టర్ కోరారు.

# పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే**



**గుండాల/భువనగిరి ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. ఆదివారం ఆయన డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్లు పి.బెన్ షాలోమ్, గంగాధర్‌లతో కలిసి జిల్లాలో పార్లమెంట్ సాధారణ ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ శనివారం విడుదల చేసిందని, మనకు నాలుగవ విడతలో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. వచ్చే ఏప్రిల్ 18వ తేదీన నోటిఫికేషన్, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్‌ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 29న నామినేషన్‌ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరుగుతుందని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సంబంధించి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఇబ్రహీంపట్నం, మునుగోడు, భువనగిరి, నకరేకల్, తుంగతుర్తి, ఆలేరు, జనగాం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటి పరిధిలో 2141 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని, 8,94,789 మంది మహిళలు, 9,05,531 మంది పురుషులు, 78 మంది ఇతరులు కలిపి మొత్తం 18 లక్షల 398 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఓటరుకు రెండు కిలోమీటర్ల పరిధిలో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించిన శనివారం నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్త నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని, 23 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 23 స్టాటిస్టికల్ సర్వయ్లెల్ టీములు, 9 వీడియో వీవింగ్ టీములు క్షేత్రస్థాయిలో పనిచేస్తాయని, పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగే ఎన్నికల ప్రక్రియకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే ప్రతి ఒక్కరికి నిబంధనలు వర్తిస్తాయని అన్నారు. ఎన్నికల ప్రక్రియకు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందిన, జిల్లాలో తొమ్మిది చెక్ పోస్టుల ద్వారా పూర్తి నిఘా ఉంటుందని, నగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా, అలాగే గంజాయి, మత్తు పదార్థాల రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదుతో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. తనిఖీల నిర్వహణలో ప్రతి పనిని వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందన్నారు.

# రూ.79.57 కోట్లతో రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టుల నిర్మాణం

**- కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో ఆర్‌అండ్‌బి, పంచాయితీరాజ్ బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు విడుదల**

**- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 17 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ రోడ్ల నిర్మాణం కోసం రూ.79.57 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఆదివారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ ఉత్తర్వులు ఈనెల 15న జారీ అయినట్లు ఆయన పేర్కొన్నారు. రెండు నియోజకవర్గాల్లో మొత్తం 50 పనులు నిర్మించడం కోసం నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా రూ.3.50 కోట్లతో కల్మల్‌చెరువు, దిర్శించర్ల వరకు ఆర్‌అండ్‌బి తారు రోడ్డు నిర్మాణం కోసం, అలాగే రూ.2.80 కోట్లతో కల్మల్‌చెరువు నుండి గానుగబండ వరకు తారు రోడ్డు నిర్మాణం, అలాగే రూ.2.80 కోట్లతో అలింగాపురం నుండి హనుమంతులగూడెం వరకు ఆర్‌అండ్‌బి రోడ్డు నిర్మాణం కోసం నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే రూ.84 లక్షలతో హ నుమంతులగూడెం నుంచి సోమ్లతండా వరకు రూ.3.50 కోట్లతో కల్మల్‌చెరువు నుండి బొత్తలపాలెం వరకు రహదారి నిర్మాణం, అలాగే రూ.4.20 కోట్లతో కల మ్ల్ చెరువు నుండి పాలకీడు సబ్‌స్టేషన్ వరకు తారు రోడ్డు నిర్మాణం, మరో రూ.3.50 కోట్లతో గానుగబండ నుండి హనుమంతులగూడెం వరకు రూ.1.40 కోట్లతో గానుగబండ ఉన్నత పాఠశాల నుండి పరెడ్డిగూడెం వరకు, అలాగే రూ.3.15 కోట్లతో పొనుగోడు నుండి అప్పన్నపేట వరకు రూ.50 లక్షలతో పొనుగోడు పాత బ స్టాండ్ నుండి మెయిన్ రోడ్డు వరకు, అలాగే రూ.70 లక్షలతో మల్లయ్య గూడెం నుండి పాత నేరేడుచర్ల వరకు, అలాగే రూ.1.80 కోట్లతో ముసి ఒడ్డుసింగారం నుండి రోళ్లవారిగూడెం వరకు తారు రోడ్డు నిర్మాణంకు నిధులు విడుదలైనట్లు తెలిపారు. అలాగే రూ.1 కోటితో రాఘవాపురం నుండి అలింగాపురం వరకు రోడ్డు విస్తరణతోపాటు కంకర రోడ్డు నిర్మాణం, మరో రూ.3.50 కోట్లతో బెట్టెతండా నుండి శూన్యంపాడు వరకు రూ.10 లక్షలతో ముసిఒడ్డుసింగారం, రోళ్లవారిగూడెం రోడ్ల పై కల్వర్టు నిర్మాణం, అలాగే మరో రూ.10 లక్షలతో బెట్టెతండా, ముసిఒడ్డుసింగారం రోడ్డుపై కల్వర్టు నిర్మాణంకు నిధులు మంజూరయ్యాయన్నారు. అలాగే రూ.1.15 కోట్లతో బూరుగడ్డ, హుజూర్‌నగర్ రోడ్డులో చెరువు వద్ద లో లెవల్ కాజ్‌వే నిర్మాణం, మరో రూ.30 లక్షలతో మాచవరం నుండి బేతవోలు రోడ్డు వరకు జమ్మికుంట వాగుపై లెవల్ కాజ్‌వే నిర్మాణంకు నిధులు విడుదలయ్యాయని తెలిపారు. అంతేగాకుండా రూ.60 లక్షలతో బూరుగడ్డ, రాయినిగూడెం వరకు రోడ్డు ప రిధిలో ఉన్న పడితంకుంటబంధంపై లోలెవల్ కాజ్‌వే నిర్మాణం, మరియు వేములూరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, మరో రూ.20 లక్షలతో మర్రిగూడెం గ్రామం వాగుపై కల్వర్టు నిర్మాణం, రూ.కోటితో కరక్కాయలగూడెం అయ్యప్పస్వామి గుడి వద్ద వాగుపై కల్వర్టు నిర్మాణం, రూ.30 లక్షలతో కరక్కాయలగూడెం, బూ రుగడ్డ రోడ్డు మద్యలో కల్వర్టు నిర్మాణంకు నిధులు విడుదలయ్యాయని తెలిపారు. రూ.75 లక్షలతో కరక్కాయలగూడెం నుండి సుబ్బువానిగూడెం వరకు కంకర రోడ్డు నిర్మాణం, రూ.60లక్షలతో పాచ్యతండా నుండి కప్పలకుంటతండా వరకు కంకర రోడ్డు నిర్మాణం, మరో రూ.69 లక్షలతో హైస్కూల్ నుండి అల్లీపురం వరకు కంకర రోడ్డు, రూ.95 లక్షలతో అనుములగూడెం నుండి కాచవారిగూడెం స్టేజీ వరకు లింక్ రోడ్ల నిర్మాణంకు నిధులు విడుదలయ్యాయని తెలిపారు. రూ.60 లక్షలతో అనుములగూడెం నుండి మఠంపల్లి రోడ్డు వరకు లింక్ రహదారి నిరా ్మణం, మరో రూ.2.31 కోట్లతో వేపలసింగారం నుండి కందిబండ వరకు తారురోడ్డు ని ర్మాణం, రూ.35 లక్షలతో మేళ్లచెరువు నుండి రామాలయం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం, మరో రూ.2.71 కోట్లతో నక్కగూడెం నుండి కొత్తూరు వరకు తార్ రోడ్డు నిర్మాణం, రూ.97 లక్షలతో నక్కగూడెం నుండి చింతిర్యాల ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ వరకు తారు రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే రూ.3.64 కోట్లతో నేరేడుచర్ల -దాచారం పంచాయితీరాజ్ రోడ్డు, చిల్లేపల్లి -సోమారం వరకు ఆర్‌అండ్‌బి రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణం, అలాగే రూ.2.45 కోట్లతో బూర్గులతండా నుండి సోమారం వరకు తారు రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయన్నారు. అలాగే రూ.2.30 కోట్లతో కల్లూరు నుండి మేదారం వరకు బ్రిడ్జి తారు రోడ్డు నిర్మాణం, రూ.50 లక్షలతో రోళ్లవారిగూడెం నుండి కోటాయిగూడెం వరకు తారురోడ్డు నిర్మాణం, మరో రూ.2.10 కోట్లతో నేరేడు చర్ల ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి కోదండరాంపురం వరకు తారు రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అంతేగాకుండా రూ.2.75 కోట్లతో బక్కయ్య గూడెం నుండి గడ్డిపల్లి వరకు తారురోడ్డు, రూ.2.80 కోట్లతో పాత నేరేడుచర్ల నుండి చింతకుంట వరకు తారు రోడ్డు నిర్మాణం, అలాగే రూ.1.07 కోట్లతో మిర్యా లగూడ, హుజూర్‌నగర్ వరకు, అలాగే నేరేడుచర్ల నుండి జాన్‌పాడ్ వరకు తారు రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయన్నారు. రూ.70 లక్షలతో దాచారం ఎస్ఎస్పీ కాలువ నుండి శ్రీరాంనగర్ వరకు తారు రోడ్డు, రూ.1.25 కోట్లతో దాచారం నుండి నారాయ ణగూడెం వరకు రూ.2.20 కోట్లతో లక్కారం, మగ్దూంనగర్ వరకు తారు రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే రూ.1.50 కోట్లతో గణపవరం- కాపుగల్లు సబ్‌స్టేషన్ రోడ్డుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మా ణం, రూ.1.50 కోట్లతో సీతారాంతండా- బూరుగడ్డ వరకు బ్రిడ్జి నిర్మాణం, రూ.150 కోట్లతో బేతవోలు, ఆచార్యులగూడెం రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు వి డుదల అయ్యాయన్నారు. అలాగే రూ.1.20 కోట్లతో నారాయణపురం- తొగర్రాయి రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణం, అంతేగాకుండా రూ.1.70 కోట్లతో దుబ్బనర్సింహుల గూడెం- నేరేడువాయి రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణం, అంతేగాకుండా రూ. కోటితో 9వ నెంబర్ జాతీయ రహదారి నుండి చీదెళ్లకు వెళ్లే రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణం, రూ. 1. 50 కోట్లతో మాధవరం నుండి భక్తలాపురం రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణం, అలాగే మరొక రూ.కోటితో మునగాల నుండి తాడ్వాయి రోడ్డుపై ఉన్న బ్రిడ్జి నిర్మాణంకు నిధులు విడుదల చేసినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో అనేక అభివృద్ధి పనులకు కోట్లా ది రూపాయలతో నిధులు విడుదల చేసి అభివృద్ధి